TIMES OF VARTHA (16-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/16/2024 5:56 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 16- సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 47 | పేజీలు 08 | వెల : 6/-


# కేజ్రీవాల్ రాజీనామా?

**రెండు రోజుల్లో సీఎం పదవి వదిలేస్తా: ఢిల్లీ ముఖ్యమంత్రి**

**పబ్లిసిటీ స్టంట్ : బీజేపీ, కాంగ్రెస్**



**న్యూఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు, నిజాయితీ పరుడినని ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చేవరకూ సీఎం పగ్గాలు చేపట్టబోనని చెప్పారు. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయడంతో ఆరు నెలల తర్వాత శుక్రవారం ఆయన తీహార్ జైలు నుంచి విడుద లయ్యారు. ఆదివారం ఢిల్లీలోని ఆప్ కార్యాల యంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి కేజ్రీవాల్ ప్రసంగించారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కష్టాల్లో ఉన్నప్పుడు సాక్షాత్తు భగవం తుడే తమతో ఉండి ముందుకు నడిపించాడని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. దేవుడిచ్చిన ధైర్యంతో శత్రువులతో పోరాడతానని తెలిపారు. ఆప్ నాయకులు సత్యేందర్ జైన్, అమానతుల్లా ఖాన్ ఇంకా జైల్లోనే ఉన్నారని, త్వరలోనే వారు కూడా బయటకు వస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించి, నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు, ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చేవరకూ అధికార పగ్గాలు చేపట్టబోనని ప్రతినబూనారు. కేజ్రీవాల్ అమాయాకుడా..? దోషా..? అని తాను ఢిల్లీ ప్రజలను అడగ దలుచుకున్నానన్నారు. ఢిల్లీ నూతన ముఖ్య మంత్రిని ఎన్నుకునేందుకు ఆప్ ఎమ్మెల్యేలతో రెండు రోజుల్లో సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. వచ్చే ఏడాది ఆరంభంలో జరిగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను మహారాష్ట్రతో పాటు ఈ ఏడాది నవంబర్‌లో నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ రాజీనామాపై పార్టీ సీనియర్ నేత రాఘవ్ చద్దా స్పందించారు. కేజ్రీవాల్ తన పదవిని త్యజించి అగ్నిపరీక్షకు సిద్ధమయ్యారని వ్యాఖ్యానించారు. ఆప్‌కు ఓటు వేయడంతో కేజ్రీవాల్ నిజాయితీ పరుడని ఢిల్లీ ప్రజలు నిర్ధారించనున్నారని ధీమా వ్యక్తం చేశారు. బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ దీవార్ మూవీలోని సన్నివేశాన్ని తలపిస్తూ ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ అమాయకుడని తమ చేతిపై రాసుకోవాలని చద్దా కోరారు.

# మాట తప్పిన సన్నాసివి నువ్వు కాదా?

**మాజీ మంత్రి హరీశ్ రావు**



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. 'దూలం లెక్క పెరిగిన ఓ సన్నాసి రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని నాకు సవాల్ విసిరాడు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హరీశ్ కౌంటర్ ఇచ్చారు. "నా ఎత్తు మీద ఎందుకు అసూయా?. నువ్వు లిల్లి పుట్ అంత ఉన్నవ్ అనలేనా?" అంటూ హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. "రేవంత్ రెడ్డి మాటలు మోరీల కంపును మించాయి. బూతులు మాట్లాడి గౌరవం ఇవ్వాలంటే ఎలా ఇస్తారు. ఈ రోజు నా మీద ఇష్టానుసారం మాట్లాడారు. నాకు మాట్లాడం రాదా? కానీ సంస్కారం అడ్డు వస్తోంది. నీ బుద్ధి, చరిత్ర, ఆలోచన అంతా కురచ. నువు వెంపలి చెట్టు అంత పెరిగావ్? నా అంత ఎత్తుకు నువ్వు పెరగలేవు. నా ఎత్తు గురించి ఆలోచన ఆపి రైతుల గురించి ఆలోచించు. రుణమాఫీ ఎక్కడ అయింది. చిల్లర మాటలు ఎందుకు. నీ కొండారెడ్డి పల్లి వెళ్లి ఆడుగుదాం పా? రుణమాఫీ అయిందో?. మాట తప్పిన సన్నాసివి నువ్వు కాదా?" అంటూ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. రుణమాఫీ కానీ రైతుల వివరాలు తానే పంపిస్తానని, మాఫీ చేయాలని హరీశ్ రావు అన్నారు. "అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తా అన్నారు. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటున్నారు. రెండు లక్షల పైగా రుణం ఉన్న రైతులు మేము చెప్పినప్పుడు కట్టాలని వ్యవసాయ మంత్రి చెబుతున్నారు. వ్యవసాయ మంత్రిది ఒక మాట సీఎం రేవంత్ ఒక మాట. నీ గుండెల్లో నిద్రపోతున్న మిగతా రుణమాఫీ చేసే వరకు నీ గుండెల్లో నిద్ర పోతా. ఫోర్త్ సిటీ డ్రామాలు ఆపండి. కేసీఆర్ ఫార్మాసిటీ కోసం 12 వేల కోట్ల ఎకరాలు సేకరించి పెట్టారు. దాన్ని ఫార్మా సిటీ చేయకుండా ఫోర్త్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ చేయాలనుకుంటున్నారు. అధికారంలోకి వస్తే రైతులు భూములు రైతులకు ఇస్తాం అన్నారు. ఇవ్వండి. కాంగ్రెస్‌కు రెండోసారి గెలిచే సీన్ లేదు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఏపాటి వచ్చిందో ప్రజలకు తెలుసు. కౌశిక్ రెడ్డిపై నేనే దాడి చేపించానని రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారు. మనోళ్లే వాళ్ల ఇంటికి వెళ్లారు అన్నారు. ఇప్పుడు గాంధీ ఎవరి వాడు చెప్పండి" అని హరీశ్ రావు అన్నారు.

# బీసీల లెక్క తేలాకే
# స్థానిక సంస్థల ఎన్నికలు!

- మా క్యాడర్ జోలికి వస్తే ఒళ్లు చింతపండే
- మనవాళ్ల ఇంటికి వస్తామని వాళ్లే అన్నారు
- రాజీనామా చేస్తానన్న సన్నాసి ఏమయ్యాడు?
- మహేశ్‌గౌడ్ టీపీసీసీ చీఫ్ కావడం సంతోషకరం
- ఇద్దరం సమన్వయంతో పనిచేస్తాం: సీఎం రేవంత్
- మహేశ్‌గౌడ్ బాధ్యతల స్వీకారంలో వ్యాఖ్యలు



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**

రాష్ట్రంలో బీసీ జనాభా లెక్కలు తేలాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. బీసీ కమిషన్ ద్వారా రానున్న మూడు, నాలుగు నెలల్లో బీసీ జనాభా లెక్కలు తీస్తామని, ఆ వర్గాలకు దక్కాల్సిన వాటా ఇచ్చి.. ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా నియమితుడైన బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆదివారం గాంధీభవన్‌లో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఇందిరాభవన్ ఆవరణలో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బీసీ నేత అయిన మహేశ్‌కుమార్‌గౌడ్.. టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం తామందరికీ సంతోషం కలిగిస్తోందన్నారు. 2023 ఎన్నికలు సెమీఫైనల్స్ మాత్రమేనని, 2029 పార్లమెంటు ఎన్నికలు ఫైనల్స్ అని సీఎం అభివర్ణించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెసను గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. ఎవరైనా తమ కార్యకర్తల జోలికివస్తే ఊరుకోబోమని, కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇక.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమైన కార్యకర్తలను సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలు,

మిగతా 8లో..

# వేతన మినహాయింపుపై కార్మికుల్లో వ్యతిరేకత



5లో..

# ఫార్మాసిటీ ఉన్నట్టా.. లేనట్టా? : కెటిఆర్

**తొందరపాటు నిర్ణయాలతో రాష్ట్ర పురోగతి దెబ్బతింటుంది**



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**


నగరంలో తలపెట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందా..? లేదా..? అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కోరారు. వెంటనే ప్రభుత్వం ఈ అంశంపై విధానపరమైన నిర్ణయాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ లేఖ రాశారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్‌ను అంతర్జాతీయంగా నంబర్ వన్‌గా నిలిపే ఉద్దేశంతో ఫార్మా సిటీ అనే బృహత్తరమైన ప్రాజెక్ట్‌ను కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా కెటిఆర్ గుర్తు చేశారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తుల్లో దేశంలోనే 40 శాతం వాటా కలిగి ఉందని, వెయ్యికి పైగా లైఫ్ సెన్సెన్స్ కంపెనీలకు రాష్ట్రం అడ్డాగా ఉందని తెలిపారు. ఏటా 80 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులను తెలంగాణ నుంచి తయారు చేస్తున్న విషయం ముఖ్యమంత్రికి తెలిసే ఉంటుందని, ఇలాంటి కీలకమైన రంగాన్ని మరింత ప్రోత్సహిస్తే రాష్ట్రానికి ఆదాయం పెరగటంతో పాటు మన యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. హఠాత్తుగా ఈ ప్రాజెక్ట్‌ను రద్దు చేస్తున్నట్లుగా సిఎం ప్రకటించటంతో ఫార్మా సిటీలో పెట్టుబడులు పెట్టే సంస్థలు ఆందోళన చెందాయని పేర్కొన్నారు. అదే విధంగా ఫార్మా సిటీ వస్తే ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత, బతుకులు బాగుపడుతాయని

మిగతా 8లో..

# మళ్లీ తెరపైకి జమిలి ఎన్నికలు

**ఇక లా కమిషన్‌దే కీలక పాత్ర**

**రాజ్యాంగ సవరణలు అత్యవసరం**



**న్యూఢిల్లీ :** మోడీ ప్రభుత్వం ఇప్పటి హయాంలోనే అనుకున్నట్లుగా ఒకే దేశం ఒకే ఎన్నికలు విధానాన్ని అమలులోకి తీసుకురానుంది. ఈ విషయం ఈ ప్రక్రియకు సం బంధిత వర్గాలతో స్పష్టం కాగా ఇందుకు సంబంధించి విధివిధానాలను సర్కారు రూపొందించుంటున్నట్లు వెల్లడైం ది. "ప్రస్తుత హయాంలోనే ఈ ఎన్నికల వినూత్న ప్ర క్రియ ఖచ్చితంగా అమలు అవుతుంది. ఇంతవరకూ ఆ లోచనల్లో ఉన్న అంశం వాస్తవికతను సంతరించుకుంటు ఒది" అని సంబంధిత వర్గా లు తమ తమ పేర్లు వెల్లడికారాదనే షరతుతో తెలిపాయి. ఎన్నికలను జమిలి తరహా లో నిర్వహించాల్సిన అవసరం ఉ ందని ఇప్పటికే మోడీ పలుసార్లు వేదికలపై తెలిపారు. పైగా సాధ్యాసాధ్యాల ప రిశీలనకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యం లో ఉన్నత స్థాయి కమిటీ కూడా ఏర్పాటు అయింది. పైగా ఈ కమిటీ ఇప్పటికే దేశంలో ఏకకాల ఎన్నికలు ఉత్తమమమనే విషయాన్ని నివేదిక ద్వారా కేంద్రానికి అం దించింది. ఈ విధంగా తాను అనుకున్న సంవిధానానికి అనుమతి రావడంతో మోడీ దీనిని త్వరలోనే కార్యాచరణకు తీసుకువచ్చే వీలుంది. ఎన్‌డిఎ 3 అధికారంలోకి వ చ్చి 100 రోజులు గడిచాయి. ఇప్పుడున్న కీలక మిత్రపక్షాల మద్దతు కొనసాగుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వానికి ఢోకాలేదని బిజెపి వర్గాలు విశ్వాసంతో ఉన్నా యి. ఇక జమిలి ఎన్నికలకు పార్టీలకు అతీతంగా మద్ద తు కూడా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఇప్పటికైతే ప్రతిపక్షాల నుంచి ప్రత్యేకించి ఇండియా కూటమి నుంచి ఈ ఒకే ఎన్నికల ప్రక్రియ నిర్వహణ విషయంలో స్పష్టమైన అభిప్రాయం వెలువడలేదు.

**ఇక లా కమిషన్‌దే కీలక పాత్ర**

మోడీ సంకల్పిత జమిలికి దాదాపుగా అధికారిక ముద్ర పడినట్లే. ఇక దీనికి సంబంధించిన న్యాయ చట్టపరమైన సాంకేతిక విషయాలు ప్రస్తావనకు వస్తాయి.

మిగతా 8లో..

## ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

### అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై జగన్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ముదిరాజ్ యువ జన సంఘం ఆధ్వర్యంలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్న ప్రసాద వితరణ దాతలుగా గట్టు రాములు ముత్తమ్మ అలాగే కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై జగన్ విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రారంభించడం జరిగింది, అనంతరం ఆయన చేతుల మీదుగా వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులు పులమోని లింగస్వామి ముదిరాజ్, కమిటీ సభ్యులు ఏనుగు నాగరాజు, వనమోని వెంకటేష్, గట్టు శ్రీను, గాలయ్య, చెక్క కిరణ్ , చిరంజీవి , సత్యనారాయణ సురేష్ , రమేష్, గణేష్ , దశరథ దుర్గం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై జగన్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం




యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామం ఒకటో వార్డులో తెలంగాణ తల్లి స్ట్రాచ్ వెనుక ఉన్నటువంటి గణనాథుని పూజా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న నారాయణపురం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జె జగన్, పుట్టపాక కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు గణనాథ ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కురుమల చరిత్ర, కుల దైవం చరిత్ర పుస్తకావిష్కరణ

### కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీఎస్ సివి అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ కురుమ సంఘం అధ్యక్షుడు ముత్త సంపత్ కురుమ అధ్యక్షతన జరిగిన కురుమ కుల చరిత్ర కురుమ కుల దైవం బీరప్ప స్వామి చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి కురుమల రాష్ట్ర నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా తో పాటు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, బోనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి ,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కురుమల చరిత్ర బీరప్ప స్వామి చరిత్రకు విశేషమైనటువంటి ప్రాధాన్యత ఉన్నది ఈ యొక్క పుస్తకాన్ని డాక్టర్ శేషు గారు రచించడం ఒక కురుమ సామాజిక వర్గంలో రచయితగా ముందుకు రావడం చాలా సంతోషకరం ఈ యొక్క చరిత్రను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కురుమలంతా చదువుకొని చైతన్యవంతులు కావాలని కోరుకుంటున్నామని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు కంకల శ్యాం, మాదారం కృష్ణ, రవి,బెల్లం మాధవి, శ్రీనివాస్, కురువ శ్రీశైలం, ఒగ్గు రవి, కురుమ టీవీ అశోక్, నరసింహ అనేకమంది కురుమ కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో కాలనీవాసుల నిరసన..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలోని వైయస్సార్ కాలనీలో గత వారం రోజుల నుండి తాగడానికి నీరు రావట్లేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గ్రామపంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఖాళీ బిందెలతో వాటర్ ట్యాంక్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ శోభాయాత్ర,నిమజ్జనంకు సర్వం సిద్ధం

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

నిజాం చెరువులో రేపు జరిగే గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తదితరులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో రేపు జరగబోయే గణేష్ ఉత్సవ శోభాయాత్ర, నిమజ్జనం, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్, శాంతి భద్రతల సమస్య రాకుండా పోలీసులు ముందస్తు ప్రణాళికలతో ఉన్నారని, షెడ్యూల్ ప్రకారం గణేష్ నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేయుటకు సిబ్బంది అందరూ వారికి కేటాయించిన విధులను నిర్వహించాలని ఆదేశించారు, చెరువు వద్ద గజఈత గాళ్లను, లైఫ్ జాకెట్లు, బోట్లు సిద్ధంగా ఉంచామన్నారు. మున్సిపల్ పరిధి, గ్రామాలలో సూచించిన చెరువులలో మాత్రమే నిమజ్జనం చేయాలన్నారు. పోలీస్,మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, తదితర శాఖలు కలిసి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్, డీఎస్పీ తిరుపతి, జిల్లా మత్స్యశాఖ అధికారి వీరన్న, మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ డిఈ ఉపేందర్, స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, విద్యుత్ డిఈ విజయ్, సంబంధిత అధికారులున్నారు.

# ప్రశాంతంగా గణేష్ నిమజ్జన శోభాయాత్రలు నిర్వహించుకోవాలి

### మందమర్రి సిఐ కె.శశిధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



మందమరి పోలీస్ సర్కిల్ పరిధిలో సోమవారం నిర్వహించు గణపతి నిమజ్జనం, శోభయాత్రను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఉత్సవ కమిటీ సభ్యులు తప్పక పాటించవలసిన నియమాలను తెలిపారు. అధిక సౌండ్ నిచ్చే డిజేలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదన్నారు. విగ్రహాలను తీసుకువెళ్లే వాహనాలపై మద్యం మత్తులో ఉన్న వారిని అనుమతించకూడదని, ఈ విషయాన్ని ఉత్సవ కమిటీ నిర్వాహకులు దృష్టిలో పెట్టుకొని, శోభాయాత్ర ను నిర్వహించుకోవాలని సూచించారు. రెచ్చగొట్టే నినాదాలు, కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని, మతస్థలాల దగ్గర ఊరేగింపులను ఆపడం వంటివి చేయరాద న్నారు. కన్నుల పండుగగా జరుగు గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, ఎవరు ఇతర భక్తులకు కానీ, సామాన్య ప్రజలు కానీ ఇబ్బంది కలిగేలా ప్రవర్తించరాదని తెలిపారు. ప్రతి విగ్రహ నిమజ్జనానికి వీలైనంత త్వరగా బయలుదేరాలని, వాహనాలపై పరిమితికి మించి భక్తులు వెళ్ళకూడదని సూచించారు. ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగలను గమనించి, వాహనాన్ని నడపాలని, నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్లేటప్పుడు రోడ్డును పూర్తిగా బ్లాక్ చేయకూడదన్నారు. వాహనాలకు తగిన దారి ఉండేలా ఉత్సవ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు శాంతియుతంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర జరుపుకునేందుకు ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా గణేష్ నిమజ్జనం మార్గంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కెమెరాలు పూర్తిగా పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేయడం జరిగిందని, ఈ సిసిటివి లు 24x7 పూర్తిగా సిబ్బంది పర్యవేక్షణలో ఉంటాయన్నారు. నిమజ్జన శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకునేందుకు పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## రఘునాథపురం అంబేద్కర్ యువజన సంఘం గణేష్ మండపం వద్ద మహా అన్నప్రసాద వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త - రాజాపేట



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం మధ్యాహ్నం శ్రీ వామన జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొకట్ల రాజేష్ ధర్మపత్ని స్రవంతి శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తుంగ రవీందర్, బందెలా వినోద్, కూడుదుల రాజు, కొకట్ల కర్ణాకర్, తుంగ సతీష్, తుంగ వేణు, తుంగ కర్ణాకర్, తుంగ స్వామి, తుంగ అక్షయ్, చెవుల రాజు, తుంగ మధు, తుంగ వంశీ, తుంగ శ్రీధర్, ఎడ్ల సాగర్, గోర్ల శ్రీకాంత్, తుంగ మనీకాంత్, తుంగ మనోహర్,తుంగ భరత్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ పదవులు అన్ని కులాలకు సమానంగా వచ్చేలా చూడాలి

### చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఒకే వర్గానికి రాకుండా చూడాలి

టైమ్స్ ఆఫ్ వార్త - రాజేంద్రనగర్



రాజేంద్రనగర్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ లో 14 మంది పాలక కమిటీ ఉండగా చైర్మన్, వైస్ చైర్మన్ ఫోన్ మిగతా 12 మందికి పదవులు దక్కనుంది. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను పొందాలని కొంతమంది ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. పార్టీలో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు నామినేటెడ్ పదులపై కన్నేసి తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కొన్ని రోజుల క్రితం ఒక వార్త పత్రికలో గుడిమల్కాపూర్ చైర్మన్ పదవి గండిపేట్ మండల్ మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ ముదిరాజ్ కి దక్కనుందని కాంగ్రెస్ ముఖ్య నాయకుల నుండి సానుకూలంగా సంకేతాలు ఉన్నాయని సమాచారం. అలాగే చేవెళ్ల నియోజకవర్గానికి వైస్ చైర్మన్ పదవిని ముదిరాజ్ సామాజిక వర్గానికి ఇస్తున్నారని సమాచారం. కానీ చేవెళ్ల నియో జకవర్గం బీసీ వర్గాలు ఒకే సామాజిక వర్గానికి ఎలా ఇస్తారని మండిపడుతున్నారు. బిసి లో మిగతా కులాలకు సమన్యాయం చేయాలి అని బిసి వర్గాల వారు ముఖ్యులు చర్చించుకుం టున్నారు.ఒకే వర్గానికి నామినేటెడ్ పదవులు దక్కకుండా చూడాలని అభ్యర్థులు వేడుకుంటున్నారు. చైర్మన్ ఒక వర్గానికి ఇస్తే, వైస్ చైర్మన్ ఇంకొక వర్గానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పార్టీ కోసం నిర్విరామంగా కృషి చేసిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు. ఎన్నో సంవత్సరములుగా ఎదురు చూస్తున్న నామినేట్ పదవులు మాకు దక్కాలంటే మాకు దక్కాలి అని పలు సామాజిక వర్గాల వారు కోరుకుంటున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ అందజేత..


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలో బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీర్కూరుకు చెందిన సింగన్ని స్వప్నకు ఆదివారం కుట్టు మిషన్ అందజేశారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల గాలయ్య, అవారి గంగారాం, సభ్యులు కందకుర్తి సంతోష్ గుప్తా, రషీద్, మన్నెం కిషోర్ ,మేకల విట్టల్, కొట్టూరి సంతోష్ గుప్తా, హరిగే పోశెట్టి ,భూషణ్, క్యాకప్ప, విజయ్ ,నాందేవ్, తదితరులు, పాల్గొన్నారు.



## ముగ్గురు ఐపిఎస్‌లపై సస్పెన్షన్ వేటు

హైదరాబాద్: ముగ్గురు సీనియర్ ఐపిఎస్ అధికారులపై ఎపి ప్రభుత్వం వేటు వేసింది. ముంబై నటి కాదంబరీ జత్వానీ కేసులో ఇం టెలిజెన్స్ మాజీ చీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులు, విజయవాడ మాజీ సిపి కాంతి రాణా టాటా, ఐపిఎస్ అధికారి విశాల్ గున్నీపై సస్పెన్షన్ వేటు వే సింది. ఈ ఫైల్‌పై సీఎం చంద్రబాబు తాజాగా సంతకం చేశారు. ఈ మేరకు జీవో నెంబర్లు 1590, 1591, 1592 విడుదల చేశారు. డిజిపి నివేదిక ఆ ధారంగా ముగ్గురు ఐపిఎస్‌లపై వేటు వేశారు. కాగా, ఈ వ్యవహారానికి సం బంధించి విజయవాడలో పనిచేసిన అప్పటి ఎసిపి హనుమంతరావు, ఇబ్రహీంపట్నం సిఐ సత్యనారాయణను డిజిపి సస్పెండ్ చేశారు. ఎసిపి హనుమంతరావు జత్వానీ కేసు అనంతరం కాకినాడ డిఎస్‌పిగా బదిలీ అయ్యారు. అయితే ఆమె పోలీసు కస్టడీలో ఉన్న సమయంలో హనుమంతరావు మళ్లీ విజయవాడ వచ్చి ఆమె ఇంటరాగేషన్‌లో కీలకంగా వ్యవహరించారు. అలాగే కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న సిఐ సత్యనారాయణ అసలు కేసు వివరాలను పరిశీలించకుండానే ఉన్నతాధి కారుల ఆదేశాలతో కేసు నమోదు చేసి నటిని అరెస్టు చేసినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. వేటుకు గురైన ముగ్గురు ఐపిఎస్‌లపై ముంబై నటి వ్యవహారంతో పాటు పలు అభియోగాలున్నాయి. తప్పుడు కేసులో ముంబై నటి జత్వానీని అరెస్టు చేసి, ఇబ్బందులకు గురిచేసిన వ్యవహారంలో కీలకపాత్రధారులని చెబుతున్న నాటి విజయవాడ పోలీసు కమిషనర్ కాంతి రాణా, డిసిపి విశాల్ గున్నీ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఐపిఎస్ అధికారులపైనే తీవ్రస్థాయి ఆరోపణలు రావడంతో దీనిపై డిజిపి ద్వారకా తిరుమల రావు విచారణకు ఆదేశించారు. ఆయన ఆదేశాలతో విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు



ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లో జత్వానీ, ఆమె కుటుంబసభ్యులపై నమోదైన కేసు ఫైళ్లను పరిశీలించారు. కేసు నమోదు, దర్యాప్తులో అనేక లొసుగులు ఉన్నట్లు గుర్తించారు. వీటిపై నివేదికను రూపొందించి డిజిపికి అందజేశారు. కాగా వైసిపి నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగా తనపై అన్యా యంగా కేసు పెట్టి, తల్లిదండ్రులను అరెస్టు చేశారని నటి జత్వానీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పారిశ్రామికవేత్తపై తాను పెట్టిన కేసును వెనక్కి తీసుకునేలా చేసేందుకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారని, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే ఆగమేఘాల మీద ముంబ యి వచ్చి తనతో పాటు తల్లిదండ్రులను అరెస్టు చేయడం కుట్రలో భాగమేనని ఆమె పేర్కొన్నారు. విద్యాసాగర్‌ను వెంటనే అరెస్టు చేసి తనకు, తన కుటుంబ సభ్యులకు పోలీసు రక్షణ కల్పించాలని జత్వానీ కోరిన విషయం విదితమే.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
16-09-2024


## 21వరకూ తెలికపాటి వర్షాలు



హైదరాబాద్: తెలంగాణలో ఈ నెల 21వరకూ తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కింది స్థాయి గాలులు పశ్చిమ వాయువ్య దిశనుంచి తెలంగాణ రాష్ట్రంవైపునకు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో అక్కడక్కడా రాగల రెండు రోజుల్లో ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఆదివారం రాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది. అత్యధికంగా మంచిర్యాల జిల్లా కోటపల్లిలో 12.4మి.మి వర్షం కురిసింది. వేమన్‌పల్లిలో 5.9, కొమరంభీం జిల్లా తిర్యానిలో 5మి.మి వర్షం కురిసింది. కడ్డం పెద్దేరులో 3.9, తాండూరులో 3.6, దహేగాన్‌లో 1.9, లింగాలహత్నూర్‌లో 1.7, జైపూర్‌లో 1.6, రుద్రాంగిలో 1.4, కన్నాయ్‌గూడెంలో 1.3 మి.మిచొప్పున వర్షం కురిసింది.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి

### పోరాటాన్ని వక్రీకరిస్తున్న బిజెపి ప్రభుత్వం

### ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

### సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పాలక ప్రభుత్వాలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ, సిపిఐల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వారోత్సవాలను ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు ముఖ్య అతిధులుగా హాజరై, పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా మార్కెట్ ప్రాంతంలోని విటి అబ్రహం స్తూపం వద్ద సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య, రామడుగు లక్ష్మణ్ లు మాట్లాడుతూ, ఆనాడు తెలంగాణ ప్రాంతంలో భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం పోరాడి, 4500 మంది కరుడుగట్టిన కమ్యూనిస్టు యోధుల బలిదానంతో తెలంగాణకు విముక్తి జరిగిందని, బాంచన్ దొర అన్న చేతితోనే బంధుకులు పట్టించి, పది లక్షల ఎకరాల భూమిని రైతులకు, నిరుపేదలకు పంచడం జరిగిందని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం ఆ చరిత్రను కులమతాలు జరిగిన పోరాటమని అభివర్ణించడం దుర్మార్గమని విమర్శించారు. జాగిర్దారులు, జమీందారులు, నిజాం నవాబుల నుండి విముక్తి కల్పించిన చరిత్ర కేవలం కమ్యూనిస్టులకే ఉందన్నారు. తెలంగాణ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పార్టీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్, కంది శ్రీనివాస్, సోమిశెట్టి రాజేశం, పెద్దపల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, గోపతి సత్యనారాయణ, జి సుదర్శన్ రెడ్డి, గాండ్ల సంపత్, సిహెచ్చి శర్మ, మర్రి కుమార్, కలువల శ్రీనివాస్, రాజేష్ యాదవ్, శ్రీనివాస్, సిపిఐ నాయకులు రాయబారపు వెంకన్న, ఎండి రసూల్, ఆంటోనీ దినేష్, జెట్టి మల్లయ్య, వెల్ది ప్రభాకర్, సాదుల సంపత్, మేకల సంపత్, రమాకాంత్, తాళ్లపల్లి వీరయ్య, ఎస్ కొండయ్య, మహిళా నాయకురాలు బియ్యాల పద్మ, ఎలిగేటి వజ్ర లు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా బిజెపి సభ్యత్వ నమోదు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

భారతీయ జనతా పార్టీ ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని బిజెపి నాయకులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని 12,13,14 పోలింగ్ బూతులలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు పట్టణ కన్వీనర్ కోలేటి శివ, కో కన్వీనర్ కట్ల తిరుపతి, పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, జైపూర్ ఇంచార్జ్ మల్యాల రాజమల్లు, నాయకులు జక్కుల మహేష్, శ్రీనివాస్, మొగలి అంజయ్య లు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వానికి విశేష స్పందన

### బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

జిల్లాలో భారతీయ జనత పార్టీ(బిజెపి)సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు బిజెపి సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా తీసుకుంటున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని అశోక్ రోడ్, అండాలమ్మ కాలనీ, రాజీవ్ నగర్, ఎన్టీఆర్ నగర్ లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో జిల్లాలో అత్యధిక సభ్యత్వాల కోసం ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వం నమోదు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పురుషోత్తం జాజు, పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల కృష్ణమూర్తి, జోగుల శ్రీదేవి, అమీరిశెట్టి రాజు, పచ్చ వెంకటేశ్వర్లు, తరుణ్ సింగ్ లు పాల్గొన్నారు.

## గణపతి మండపం వద్ద అన్నప్రసాద మహోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసరుల్లాబాద్ మండల్ లోని నేమలి గ్రామంలో దళిత దండోరా కాలనిలో శ్రీ యోగేశ్వర్ గణేష్ మండలి వద్ద ఆదివారం 9వ రోజు సందర్భంగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మెక్కా సాయి కూతురు,కొడుకు భువన్ కుమార్. సాయి శృతి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ మహోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు గరుగల్ల బాలరాజ్ తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మవురం శ్రీకాంత్ తోపాటు గణేష్ మండలి సభ్యులు, పెద్దలు, యువకులు, పిల్లలు పాల్గొనడం జరిగింది. అలాగే రాత్రి గణేష్ మండలి వద్ద భజన మహోత్సవం నిర్వహించారు.

## లారీ ఢీకొని బాలుడు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



లారీ ఢీకొని విద్యార్థి మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరి స్టేజి వద్ద చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ పట్టణానికి చెందిన నసీమా అషబ్ దంపతుల కుమారుడు మహమ్మద్ అబ్బాకర్ (7) సెలవులలో తన అమ్మమ్మ ఊరు ఫణిగిరి గ్రామానికి వచ్చినాడు. కిరాణం షాప్ వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా సూర్యాపేట నుండి జనగాం వైపు వెళ్తున్న లారీ TS 07 UA 1278 ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యార్థి తాత యాకు పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై ఐలయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటివరకు కళ్ళముందే ఉన్న కుమారుడు అకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు.

## మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణస్వీకారానికి తరలిన కాంగ్రెస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నూతన రథసారథి, టీపీసీసీ నూతన అధ్యక్షుడు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ ల ఆదేశాల మేరకు హైదరాబాద్ లోని నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై, నూతన పిసిసి అధ్యక్షుల ప్రమాణ స్వీకారం చేసిన మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు. ముందుగా మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, వారి వెంట గన్ పార్క్ వెళ్లి, అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, అనంతరం ర్యాలీగా గాంధీభవనం చేరుకొని, అక్కడ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొనడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ ను పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవిలో నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆఫీస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయ్, శ్రీధర్, నిజాం, రాజు, రమేష్, జనార్దన్ లు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో అక్షర గణేష్ మండలి నిర్వాహకులకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణంలో గత మూడు సంవత్సరాలుగా పర్యావరణహితమైన మట్టి వినాయకుని ప్రతిష్టిస్తున్న అక్షర యూత్ గణేష్ మండలి నిర్వాహకులను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం గణేష్ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు మాయ రమేష్ ఆధ్వర్యంలో నిర్వాహకులను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాయ రమేష్ మాట్లాడుతూ, మట్టి వినాయకుని పెట్టి ఈ ప్రాంతంలో మిగిలిన గణేష్ మండపాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో పట్టణంలో అందరూ మట్టి విగ్రహాలని ప్రతిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, మండలి నిర్వాహకులు అసది సురేష్, కలవల అశోక్, సిరికొండ సతీష్, గిరి, రాము, గెల్లి ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



నాగారం మండలంలోని పేరబోయినగూడెంలో రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ట్రస్ట్ ఫౌండర్ రేఖ బోయలపల్లి ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సుమారు 500 మందికి పులిహోర ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ మడ్డి పద్మ,పాక వీరేష్ యాదవ్, పేరబోయిన ఉప్పలయ్య,ఉప్పుల భాస్కర్, సందీప్, మణి, ప్రశాంత్, అఖిల్, లింగరాజు, అరుణ్, ఉదయ్, వేణు, దినేష్, నవదీప్,పెసర మహేష్ తదితరులు పాల్గొన్నారు.







తెలంగాణ ఉద్యమ నాయకుడు స్వర్గీయ జిట్టా బాలకృష్ణ రెడ్డి సంతాపసభను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సంతాప సభలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు బిఆర్ ఏస్ అగ్ర నేతలు కేటీఆర్, మహమ్మద్ అలీ, గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కి చెందిన ఎమ్మెల్యేలు పాల్గోని స్వర్గీయ బాలకృష్ణ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిట్టా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన ఉద్యమ నేతఅని వారందరూ కొనియాడారు ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధించారు.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

## ప్రజా పాలన కాదు.. ప్రజా వంచన దినోత్సవంగా జరుపుకోండి : బండి సంజయ్

రాష్ట్రంలో ప్రజా పాలన దినోత్సవంగా కాకుండా, తెలంగాణ ప్రజా వంచన దినోత్సవంగా జరుపుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే తాము భాగస్వాములం అవుతామని అన్నారు. తెలంగాణ ప్రజలను హింసించిన రజకార్ల పార్టీతో అంటకాగుతారా? అని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ విమోచన దినోత్సవాల నేపథ్యంలో సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ తోపాటు పలువురు నేతలతో కలిసి ఫోటో ఎగ్జిబిషన్ ను బండి సంజయ్ తిలకించారు. అనంతరం వారితో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగారు. సెప్టెంబర్ 17న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్వవం ఎందుకు నిర్వహించడం లేదో సమాధానం చెప్పాలని బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం' పేరుతో ఆ పార్టీ తెలంగాణ ప్రజలను వంచిస్తోందన్నారు. 50 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస పార్టీ ప్రజలను వంచించినందున 'తెలంగాణ ప్రజా వంచన దినోత్సవాన్ని' నిర్వహించుకోవాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలను రాచిరంపాన పెట్టిన రజకార్ల పార్టీ వారసులకు కాంగ్రెస్ వత్తాసు పలకడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహించాలని మాట ఇచ్చిన తరువాత వరుసగా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మోదీ ఆదేశాలు, అమిత్ షా సూచనల మేరకు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ భాగమై ఈ ఉత్సవాలు నిర్వహిస్తోందని అన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
16-09-2024
4

## బాపూనగర్ గ్రామంలో అన్నప్రసాద వితరణ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం బాపూనగర్ గ్రామంలో శ్రీఆంజనేయ గణేష్ మండలి కమిటీ సభ్యులు గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా గణనాధుడికి భక్తులు ప్రత్యేక పూజలు హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం శ్రీఆంజనేయ గణేష్ మండలి ఉత్సవ కమిటీ సభ్యులు 300 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు అన్న ప్రసాదం స్వికరించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు రంజిత్, కిషోర్, రాము, ప్రవీణ్, రాజుకుమార్, శేఖర్, శంకర్, విజయ్, కళ్యాణ్, వికాస్, మహేష్, రాము, రాజశేఖర్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# డైనమిక్ హాకీ కోచ్ మక్బూల్ కు ఘనంగా వీడ్కోలు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ హాకీ కోచ్ మహమ్మద్ మక్బూల్ అహ్మద్ ను ఇందూర్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గత 32 సంవత్సరాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో క్రీడల శాఖ తరపున ఆయన కీలక పాత్రను పోషించారని పలువురు ఆయన సేవలను కొనియాడారు. ఆయన సుశిక్షణలో ఎంతోమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి గుర్తింపు పొందిన ఘనత మక్బూల్ కే దక్కుతుందని ప్రశంసించారు. హాకీ క్రీడ కోసం పాటుపడుతూ క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆయన అహర్నిశలు శ్రమించి కృషి చేశారని చెప్పారు. ఆయన శిష్యరికంలో ఎంతోమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే కాకుండా ఆయా ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడిన వారు ఉన్నారని, అందుకు కృతజ్ఞత పూర్వకంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం వేదికగా ఆయనకు ఘన సన్మాన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ క్రీడాకారులు మాట్లాడుతూ ఆయన వద్ద ఓనమాలు నేర్చుకొని వారి ఉజ్వల భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేసిన మక్బూల్ ను డైనమిక్ కోచ్ గా అభివర్ణించారు. హాకీ క్రీడాంశాన్ని ఎంచుకొని ఇంతటి గుర్తింపు పొందడానికి ప్రధాన కారణం కోచ్ మక్బుల్ అని అన్నారు. విద్యార్థి దశ నుంచే తమను హాకీ క్రీడాంశంలో మెలకువలను నేర్పుతూ ప్రయోజకులుగా తీర్చిదిద్దడం పట్ల ఆయనకు కృతజ్ఞత పూర్వకంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ



కార్యక్రమంలో డివైఎస్ఓ ముత్తన్న, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఏ. లింగయ్య, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఎస్. రవీందర్, ఇంటర్నేషనల్ హాకీ క్రీడాకారిణి యెండల సౌందర్య, వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగరీత్యా స్థిరపడిన సీనియర్ క్రీడాకారులు సుమన్, డాక్టర్ పందిరి స్వామి కుమార్, గంగాధర్, నర్సింగ్, స్వప్న, కవిత, సంధ్యా, సాగర్, శివ, శ్రీకాంత్, హరీష్ కపిల్ కృష్ణ, ఆరిఫ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

యువత భక్తి భావంతో ఉంటూ గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగేపు భూమయ్య అన్నారు. ఆదివారం సాలురా మండల కేంద్రంలోని ముది రాజ్ కాలనీలో ఏర్పాటుచేసిన శ్రీ శివ సాయి గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావంతో విఘ్నేశ్వరుని పూజలు జరుపు కొని భక్తిని చాటాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంగెపు దత్తు, సున్నపు రాజు, శివ, గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో శోభాయాత్ర రథం వితరణ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో నాయబాద్ కాలనీలోని మహాలక్ష్మి మందిరం వద్ద ఏర్పాటు చేసిన గణేష్, దుర్గామాతల శోభయాత్ర కొరకు బీజేపీ నాయకులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) తన తల్లిదండ్రుల పేరుమీద రథంను మహాలక్ష్మి మందిరానికి విరాళంగా అందజేశారు. ఈమేరకు ఆదివారం బోధన్ సిఐ నరేష్, కుమార్,ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డిల చేతుల మీదుగా శోభయాత్ర రథాన్ని గణేష్ నిమజ్జనం కొరకు అందజేశారు. ఈ సందర్భంగా రామచందర్ మాట్లాడుతూ... శోభయాత్ర లకోసం రథాన్ని అద్దెకు తీసుకురావడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని స్వంతంగా రథం ఉంటే బాగుంటుందని ఆలోచించి లక్షా20 వేల రూపాయలతో శోభాయాత్ర రథం తయారు చేయించడం జరిగిందన్నారు. మునుముందు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోనే కాకుండా మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు తనవంతుగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సేవ కార్యక్రమలు చేయడానికి ముందుకు వస్తున్నందుకు రాంచందర్ కు ఎడపల్లి గ్రామం తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. ఇంకా ఆయన మరెన్నో సేవ కార్యక్రమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, నాయుడు శంకర్, ఎల్లయ్య యాదవ్, జనగాం మోహన్ రెడ్డి, నాయుడు పోతన్న, మల్లెపూల శ్రీనివాస్, సుభాష్, బీజేపీ నాయకులు,యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీర్లు ప్రపంచాన్ని సృష్టిస్తారు



రోటరీ క్లబ్ అధ్యక్షుడు బిరెల్లి విజయరావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇంజనీర్లు ప్రపంచాన్ని సృష్టిస్తారని, ప్రముఖ ఇంజనీర్స్ విద్యావేత్త మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా ఇంజనీర్ల దినోత్సవం జరుపుకుంటారని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు అన్నారు. ఇందులో భాగంగా స్థానిక నిశిత కళాశాలలో రోటరీ క్లబ్ నిజామాబాద్, రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ నిషిత డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఇంజనీర్ల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రాజ్కుమార్ సుబేదార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి ప్రపంచం దాదాపు ఇంజనీర్ల కృషి ఫలితంగానే కొత్త కొత్త నిర్మాణాలు, కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్తుందని అన్నారు. ఎందరో మహానుభావులు ఎన్నెన్నో అద్భుతాలు, కట్టడాలు సృష్టించి కళాత్మకంగా తీర్చిదిద్ది మన కంటికి చూపెట్టారని అన్నారు. తదనంతరం ప్రముఖ ఇంజనీర్స్ అయిన శ్రీనివాస్ జాలిగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోడ్ సైడ్ బిల్డింగ్స్ కామారెడ్డి, మారా గంగారెడ్డి సివిల్ ఇంజనీర్ అంకాపూర్ లను మెమెంటోలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. వీరు ప్రత్యక్షంగా పరోక్షంగా సమాజానికి ఎనలేని సేవలు చేస్తున్నారని, ఎన్నెన్నో కట్టడాలు నిర్మించారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గంగారెడ్డి, బాబురావు, సతీష్, జ్ఞాన ప్రకాష్, రామకృష్ణ, వి. శ్రీనివాసరావు, సాగర్ మలాని, పవన్ పాండే, కళాశాల ప్రిన్సిపల్ స్వప్న, డైరెక్టర్, సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా లక్ష్మీ గణపతి యాగం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ బ్రాహ్మణ సేవా సమాజ్ ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి యాగం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని బ్రాహ్మణ గల్లి లో గల శ్రీ సార్వజని గణేష్ మండలి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా చేపట్టిన లక్ష్మీ గణపతి యాగం కార్యక్రమంలో 71 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి వరిష్ట నాగరిక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల కొరకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూజశ్రీ నిఖిల్ చేతన కేంద్రం వ్యవస్థాపకులు గురూజీ బ్రహ్మశ్రీ అనిల్ కుమార్ జోషి విచ్చేసి మాట్లాడారు. ముఖ్యంగా మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలందరూ సన్మార్గంలో నడుచుకోవాలని భక్తులకు వివరించారు. ఇంట్లో ఉన్న దేవుడు ఇంటిల్లిపాదికి కుటుంబ క్షేమం చూస్తే, ఆలయంలో ఉన్న దేవుడు లోకాన్ని సంరక్షిస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ పట్వారి, సమాజ్ అధ్యక్షులు ప్రవీణ్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి ఉమానంద్ వైద్య, కోశాధికారి అయినంపూడి చక్రవర్తి,రామారావు పాఠక్, విజయ్ కులకర్ణి, గణేష్ కులకర్ణి, సునీల్ భాస్కరాచర్య, నరేష్ కులకర్ణి, బ్రాహ్మణ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యూ 50 వసంతాల లోగో ఆవిష్కరణ

### విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయాలి : రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు వి. భాస్కర్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పి.డి.ఎస్.యూ అర్ధ శతాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా పిడిఎస్‌యూ 50 వసంతాల లోగో ఆవిష్కరణ కార్యక్రమం నిజామాబాద్ నగరంలో పిడిఎస్‌యూ పూర్వ, ప్రస్తుత నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు వి. భాస్కర్ మాట్లాడుతూ 1974 సంవత్సరంలో పి.డి.ఎస్.యూ ఏర్పడిందని, గత 50 సంవత్సరాల కాలంలో విద్య రంగ సమస్యలపై, శాస్త్రీయ విద్యా సాధనకై, సమ సమాజ స్థాపనకై, నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం, విద్య ప్రైవేటీకరణ కార్పొరేటికరణకు వ్యతిరేకంగా పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం పోరాడుతూ వస్తుందన్నారు. 50 ఏళ్ల జార్జ్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, రంగవల్లి, ఎందరో విద్యార్థి రత్నాలు తమ ప్రాణాలను బిగిపిడికిలి జెండా కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించరని అన్నారు. పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని, అక్టోబర్ 24న జరిగే పి.డి.ఎస్.యూ శతాబ్దోత్సవ సభను పూర్వ, ప్రస్తుత పి.డి.ఎస్.యూ కార్యకర్తలు జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ పి.డి.ఎస్.యూ నాయకులు వి. భాస్కర్, పరుచూరి శ్రీధర్, దాసు, పోచయ్య, పురుషోత్తం,




అరుణ, ఆకుల నారాయణ, రమేష్, సరిత, అన్వేష్, రవి, ప్రస్తుత పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్, నాయకులు ప్రిన్స్, రవీందర్, నిఖిల్, శివసాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్‌నగర్‌లో వినాయక మండపాలను సందర్శించిన కుమార్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

వినాయక నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా 9వ రోజు ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాలను సందర్శించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్. అనంతరం తీర్థ ప్రసాదాలు తీసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వి. వెంకటయ్య, బాలు యాదవ్,కాసిం యాదవ్,అప్పారావు, పరమేష్ గౌడ్, రామ్ రెడ్డి,మల్లికార్జున్,శంకర్ సింగ్, వెంకట్ యాదవ్,లోహిత్, జోగారావు.సంగారెడ్డి, అరుణ్, రాజు యాదవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## యంగ్ స్టార్ యూత్ గణేష్ సన్నిదానంలో ప్రత్యేక పూజలు అన్నప్రసాధం వితరణ



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

యంగ్ స్టార్ యూత్ గణేష్ సన్నిదానం వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాదన వితరణ నిర్వహించారు. గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని వినాయక చవితిరోజు (గత శనివారం) గణేష్ నికి సంప్రదాయప్రకారం పూజలు చేసి మండపంలో నెలకొల్పారు.,ఎనిమిది. రోజులు యంగ్ స్టార్ యూత్ సభ్యులు, ప్రత్యేక పూజలు చేసి,9 వ రోజు అన్నప్రసాధం భక్తులకు యూత్ సభ్యుడు సూరజ్, సహకారముతో యంగ్ స్టార్ ఆధ్వర్యములో ప్రత్యేక వంటలు చేయించి, అన్నప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు . ముందుగా గణనాతునికి ప్రత్యేకతీపి వంటలుచేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం గణనాథుని ప్రసాదంగా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కమిటి సభ్యులు మహేష్, భూమేష్, శ్రీకాంత్ ఎం. సూరజ్,శ్రీకాంత్,,(బస్టాండ్) అరుణ్, సాయిలు, రాజు, లకేష్,నరేష్,నవీన్, డి నవీన్, చంటి, బి,నడిపి సాయిలు, చింటూ,గల్లీ పెద్దమనుషులు, యువతి యువకులు, పెద్దమొత్తంలో మహిళలు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
16-09-2024


## గీతా మకరందం గ్రంథాలను ఉచితంగా పంపిణీ చేసిన సీఐ మున్నూరు కృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలం తాడుకోల్ శివార్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీలో బాన్సువాడ పట్టణ సీఐ ఎం కృష్ణ చేతుల మీదుగా గీతామకరందం గ్రంథాలను పంపిణీ చేయడం జరిగింది. ఉడుగుల సంజీవ్ విజయ దంపతుల ఆధ్వర్యంలో భగవద్గీత పెద్ద గ్రంథాలను పిల్లలకి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చిన సిఐకి, విజయకు జర్నలిస్టులు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈశ్వరయ్య సేటు కుటుంబం చాలా సంవత్సరాల నుండి ఉచితంగా భగవద్గీత గ్రంథాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## మరిపెడ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

### అన్ని దానాల కన్నా అన్నదానంమిన్న

### మరిపెడ పద్మశాలి సేవా సంఘం సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో మరిపెడ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల్లో భాగంగా ఆదివారం వినాయక మండపం దగ్గర ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి మరిపెడ పట్టణ అధ్యక్షుడు దేవరశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ హిందూ ధర్మం యొక్క ఆచార సంప్రదాయాలు గొప్పవని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా ఇలాంటి దైవిక కార్యక్రమాల్లో ప్రతి హిందువు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సంఘ భాధ్యులు కుల పెద్దలు మహిళలు ..కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## మంగల్ పహాడ్ గ్రామంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం






టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం మంగల్ పాడ్ గ్రామంలోని శ్రీబాలరామ గణేష్ మండలి వారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి గణనాథులకు ప్రత్యేక కుంకుమ అర్చన,హారతి కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు సురేష్ గౌడ్ తెలిపారు.ఆదివారం శ్రీబాలరామ గణేష్ మండపం వద్ద ఉత్సవ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.శ్రీ బాలరామ గణేష్ ఉత్సవ కమిటీ చేపట్టిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి బోధన్ రూరల్ సిఐ.నరేష్, ఎడపల్లి ఎస్ఐ.వంశీ కృష్ణ రెడ్డిలు గణేష్ మండపాన్ని సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సిఐ,ఎస్ఐలు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాణిక్యాల సురేష్ గౌడ్,అరుణ్ గౌడ్,రామకృష్ణ గౌడ్,బండ నవీన్, నవీన్ కుమార్,రాజేందర్,అరుగుల నాగరాజు,గడ్డం గంగాధర్,నాని,అరుగుల సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

# వేతన మినహాయింపుపై కార్మికుల్లో వ్యతిరేకత

## యాజమాన్య తీరును తప్పుపడుతున్న కార్మిక వర్గం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



కార్మికుల ఫైల్ ఫోటో

దేశంలో ఎక్కడ విపత్తులు వచ్చినా సింగరేణి బొగ్గు గని కార్మికులు గతంలో ఎన్నోసార్లు వారి వేతనం నుండి ఎంతో కొంత సహాయాన్ని అందిస్తూ, సింగరేణికి వన్నె తెచ్చేలా, ప్రభుత్వాలకు బాసటగా నిలిచిన సందర్భాలు అనేకం కలవు. కానీ నేడు సింగరేణి యాజమాన్యం వరద సాయం కొరకు కార్మికుల ఒకరోజు వేతనాన్ని మినహాయించి, రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలనే నిర్ణయానికి సింగరేణి కార్మిక వర్గం నుండి తీవ్ర వ్యతిరేకత వినిపిస్తుంది. వరద సాయం కొరకు కార్మికుల ఒక్కరోజు వేతనాన్ని కోత విధించేలా సింగరేణి యాజమాన్యం నిర్ణయించగా, యాజమాన్యం నిర్ణయం పై కార్మికులు తమ వ్యతిరేకత వ్యక్తపరుస్తూ, వినతిపత్రాలు అందజేయడంతో పాటు సోషల్ మీడియా వేదికగా తమ నిరసన గళాన్ని వినిపిస్తున్నారు. వేతనాన్ని కోత విధించే బదులు సింగరేణి నిధి పేరిట గనులు, విభాగాలలో చందాలు జమ చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి అందే చేయాలని యాజమాన్యాన్ని కోరుతున్నారు. కార్మిక వర్గంలో కేవలం వరద సాయంపై వ్యతిరేకతను తెలుపుతున్నారా లేక ప్రభుత్వం, యాజమాన్య విధానాలపై వ్యతిరేకతను ఈ విధంగా తెలుపుతున్నారా అనే చర్చ సింగరేణి వ్యాప్తంగా కొనసాగుతుంది.సింగరేణిలో ప్రకృతికి విరుద్ధంగా కార్మికులు భూగర్భంలోకి వెళ్లి, నిత్య గండంగా పనిచేస్తూ, రక్తాన్ని చెమటగా మార్చి, దేశానికి వెలుగులు నింపుతున్నారు. ఈ క్రమంలో ఎందరు బంధువులు ఉన్నా, తన పని వద్ద తోటి పనివారే ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ పని చేసుకుంటున్నారు. అందుకే కోల్ బెల్ట్ ప్రాంతాల్లో భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తూ, కలిసిమెలిసి ఒకరికొకరు సాయం అందిస్తూ ఉంటారు. విపత్తులకు సాయం చేసిన చరిత్ర సింగరేణి కార్మికులకు ఉండగా అదే విధంగా సింగరేణి పరిరక్షణ కోసం పోరాటం చేసిన సందర్భాలు సైతం అనేకం కలవు. అలాంటి కార్మికులు నేడు వరద సాయంపై తమ వ్యతిరేకతను తెలియజేస్తూ, వినతి పత్రాలు ఇస్తూ, సోషల్ మీడియా వేదికగా తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు.


### ఎందుకీ వ్యతిరేకత...!

సింగరేణి కార్మికులు సింగరేణిని కాపాడుకోవడానికి పోరాటాలలో ఎంత ముందు ఉంటారో, ప్రకృతి వైపరీత్యాలు, ఇతర పరిస్థితుల్లో సహాయం అందించడంలో సైతం సింగరేణి కార్మికులు వెనక్కు తగ్గిన సందర్భాలు లేవని చెప్పుకోవచ్చును. ఇంతలా సహాయం చేస్తున్న కార్మికులు ఎప్పటినుండో యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని ఆదాయపన్ను మినహాయించాలని కోరుతున్న పట్టించుకోకపోవడం, సింగరేణి కి రావలసిన బకాయిలను ఇచ్చి, సింగరేణిని ఆర్థికంగా బలోపేతం చేయలేక పోవడంతోపాటు కార్మికుల చిరకాల కోరిక అయిన సొంతింటి కల నెరవేర్చక పోవడం, మారు పేర్ల అంశంతో పాటు గని ప్రమాదాల్లో కార్మికులు చనిపోయినప్పుడు ప్రభుత్వపరంగా ఎలాంటి ఆర్థిక సాయం చేయకపోవడం, రిటైర్డ్ కార్మికులకు 11వ వేజ్ బోర్డ్ రివైజ్ పెన్షన్ను అందించకపోవడం రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపు తదితరు సమస్యలు పరిష్కరించకపోవడంతో పాటు డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ నిధులు తోపాటు ఎమ్మెల్యేలకు, ఇతర రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు సింగరేణి నుండి కోట్ల రూపాయల నిధులను దారి మళ్లించడం, అదే స్థాయిలో సింగరేణి కార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయించకపోవడం వంటి అంశాలు కార్మికులను బాగా కలిచి వేస్తున్నాయి. వరద సాయం వ్యతిరేకతపై ప్రభుత్వాలు ఏవి ఉన్నా సింగరేణిని ఒక ఏటీఎం కార్డు లాగే చూస్తున్నాయే తప్ప కార్మిక సమస్యలను పట్టించుకోవడం లేదని, కార్మికులు కష్ట కాలంలో ఉంటే ఏ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని కార్మిక వర్గం తీవ్ర నిరాశ నిస్పృహల్లో ఉన్నది. చివరకు గత ఆర్థిక సంవత్సరం గడిచి ఐదు నెలలు దాటుతున్న, కార్మిక సంఘాలు మొత్తుకుంటున్న, ఇప్పటివరకు సింగరేణికి వచ్చిన లాభాలను ప్రకటించకపోవడం, లాభాల వాటా ఇవ్వకపోవడం వంటి అంశాలే కాక ఎన్నికలప్పుడు తమ అవసరాల మేరకే బార్డర్ లో సైనికులు అంటూ పోల్చే నాయకులు, కష్ట కాలంలో ఎవరు ఆదుకోకపోవడంతో చివరకు తాము ఎన్నుకున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సైతం లేఖ రాసిన కార్మికులకు తెలియజేయకపోవడం వంటి వాటిపై కార్మికులు పూర్తిస్థాయి అసంతృప్తితో ఉన్నారు. కార్మికుల వేతనాలనుండి ఒకరోజు బేసిక్ రికవరీ చేయాలంటే కార్మికుని అనుమతి లేకుండా, మీకు మీరే నిర్ణయం తీసుకుని, మా వేతనాలలో నుండి రికవరీ ఎలా చేస్తారని సోషల్ మీడియా వేదికగా నిరసన వ్యక్తం చేస్తుంటే, గెలిచిన సంఘాలు ఇప్పటివరకు మౌనం పాటిస్తూ ఉండడం కార్మికులకు మింగుడు పడడం లేదు. ఇప్పటికైనా గెలిచిన సంఘాలు, యాజమాన్యం, ప్రభుత్వం కార్మికులకు ఏ మేరకు కార్మికుల మెప్పు పొంది రికవరీ చేస్తారా లేదా వెనక్కు తగ్గి, కార్మికుల అభీష్టం మేరకు డొనేషన్ బాక్సులు ఏర్పాటు చేస్తారో వేచి చూడాలి.

# లండన్ లో ప్రవాస భారతీయుల భారీ గణేష్ నిమజ్జన ర్యాలీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



యూకేలోని లండన్ లో గణేష్ పండుగ ఉత్సవాలను ప్రవాస భారతీయులు ఘనంగా జరుపుకుంటున్నారు. నవరాత్రుల్లో చివరి రోజు గణేష్ నిమజ్జనం భారీ ర్యాలీ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకోవడంతో పాటు స్వదేశంలో లాగా లండన్ పురవీధుల్లో పోలీసు ప్రొటెక్షన్ తో గణేష్ విగ్రహాన్ని టాప్ లేని వాహనంలో ఊరేగించారు. డిజే సౌండ్ సిస్టంతో ఆటాపాటలు, డాన్సులు చేస్తూ, డప్పు వాయిద్యాలతో, టపాసులు పేలుస్తూ కన్నుల పండువగా 200 మంది ప్రవాస భారతీయులతో కలిసి భారీ నిమజ్జనం ర్యాలీ నిర్వహించారు. లండన్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ నరేష్ మెడిచేట్టి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను లండన్ లో ఉన్న ప్రవాస భారతీయులందరూ కలిసి కుల మత బేధాలు లేకుండా ఒక దగ్గరికి చేరి గణేష్ పండుగను ఘనంగా జరుపుకోవడం విశేషం. భారతీయ సాంప్రదాయ పద్ధతిలో ప్రతి రోజూ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ కు చెందిన అద్దండి రక్షిత పటేల్ లడ్డూ వేలం పాటలో ˇ501 (55000 వేల రూపాయలు) దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ నిజామాబాద్ నగరానికి చెందిన మెడిచేట్టి నరేష్ మాట్లాడుతూ మనం ఎక్కడ ఉన్న మన సప్రదాయాలను పాటిస్తూనే ఉండాలని, ఎక్కడ ఉన్నా కులాలు మతాలకు అతీతంగా పండుగలు జరుపుకుంటున్నామన్నారు. ఇండియాలోనే కాకుండా లండన్ లో కూడా మన సాంప్రదాయాలను గౌరవించి మాకు అన్ని విధాలా అండగా నిలబడిన అందరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మహమ్మద్ ముస్సాదిక్, భరత్, విజయ్, సహానా, రక్షిత, ఉషా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళి

### మెరిట్ విద్యార్థులకు, ఇంజనీర్లకు ఘన సన్మానం

### పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




పూర్వ విద్యార్థుల సంఘం ప్రభుత్వ పాలిటెక్నిక్ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఇంజనీర్స్ డే సందర్భంగా నిజాంబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో నిజాంబాద్ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం, కళాశాల ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇంజనీర్స్ డే కార్యక్రమానికి నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మంద మకరంద్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా గౌరవ అతిథిగా ఎన్ డి సి సి బ్యాంక్ నిజాంబాద్ రమేష్ రెడ్డి హాజరయ్యా. సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపల్ బి. నరేష్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పి. బాల నరసింహులు, ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్, సహాఅధ్యక్షుడు కేఎల్వి రమణ తదితరులు పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మంద మకరంద్ మాట్లాడుతూ గొప్ప ఇంజనీర్ ఉండాల్సిన 3 లక్షణాల గురించి వారు విద్యార్థులకు సూచించారు. దేశ సమగ్రత పనిలో అంకితభావంతో మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఈ మూడు లక్షణాలతోనే వారు చిన్న స్థాయి నుంచి భారతరత్న కాగలిగాడని అన్నారు. మీలాగే మోక్షగుండం విశ్వేశ్వరయ్య కూడా ఒక డిప్లమా ఇంజనీరు డిప్లమా ఇంజనీర్ తర్వాతేనే వారు ప్రావీణ్యతను సంపాదించి దేశ ప్రజల కోసం వారి చదువును ఉపయోగపడే విధంగా పనిచేసినందుకే వారికి భారతరత్న బిరుదు దక్కిందన్నారు. కాబట్టి మీరు కూడా నిజాంబాద్ ఉత్తమ పాలిటెక్నిక్ నుంచి మీరు కూడా ఒక లక్ష్యాన్ని పెట్టుకొని భారతరత్న కావాలనే ఒక లక్ష్యంతో ముందుకెళ్తే మీరు కూడా ఒక ఉత్తమ ఇంజనీర్ అవుతారని అన్నారు. సైన్స్ అండ్ ఇంజనీరింగ్ గురించి క్లుప్తంగా ప్రస్తావించారు. ఇంజనీర్స్ మ్యాథమెటికల్ బేసిక్స్ ఉంటే ఏదైనా సాధించవచ్చు కాబట్టి మీ కళాశాల నుంచి ఇంజనీరింగ్ ను మీరు నేర్చుకున్న విద్యను అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వారి ప్రసంగం విద్యార్థుల విజ్ఞానాన్ని పెంచే దిశగా కొనసాగించారు. గౌరవ అతిథిగా హాజరైన కుంట రమేష్ రెడ్డి మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య ఒక సామాన్య కుటుంబం నుంచి భారతరత్నగా ఎదిగింది అతన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కూడా గొప్ప ఇంజనీర్ కావాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ బి. నరేష్ మాట్లాడుతూ విశ్వేశ్వర సామాన్య కుటుంబం నుంచి వచ్చి అప్పటి మైసూరు ప్రభుత్వంలో దివానుగా పనిచేసే స్థాయికి ఎదిగారని, మీరు కూడా అదే విధంగా గొప్ప ఇంజనీర్గా కావాలని సూచించారు. దీంట్లో అయినా నిష్ణాతులు కావాలని దాంట్లోనే మీరు ముందుకు వెళ్తూ భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పి. బాల నరసింహులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘం పాలిటెక్నిక్ కళాశాలకు చేసినటువంటి కార్యక్రమాల గురించి వివరించారు. రాష్ట్రంలోనే ఈ కళాశాలను మొదటి స్థానంలో నిలపడానికి పూర్వ విద్యార్థుల సంఘం ప్రయత్నం చేస్తుందని చెప్పారు. పూర్వ విద్యార్థుల అందరం కలిసి త్వరలో సప్తై జూబ్లీ (65 సంవత్సరాల) నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్ వందన సమర్పణ చేశారు. పూర్వ విద్యార్థుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, సంయుక్త కార్యదర్శి లు పొలాస సత్యనారాయణ, ఎం గణేష్, వినోద్ పట్వారి, విశ్రాంత ప్రిన్సిపల్ ప్రకాష్ రావు, భరత్, నాగరాజ్, రాజన్న, కిరణ్ కుమార్, రవి, ప్రశాంత్ రెడ్డి, హరికృష్ణ, ఆర్. సుమిత, ప్రభాకర్, ఎం. బాబా శ్రీనివాస్, శ్రీరామ్ మూర్తి, ప్రభాకర్, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో కాలేజీ టాపర్స్ కు గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, మెమెంటో తో సన్మానించారు. అలాగే బిగాల కృష్ణమూర్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో టాపర్ స్టూడెంట్స్ కి ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు, సర్టిఫికెట్ తో సత్కరించడం జరిగింది. అదేవిధంగా విశ్వనాథ్ రసిక సివిల్ ఇంజనీరింగ్, లకావత్ ప్రవీణ్ సివిల్ ఇంజనీరింగ్, గోసికొండ రామరాజు కంప్యూటర్ సైన్స్, కర్కా రచన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, సిలివేరి శ్రీ నిత్య ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఉమ్మేడ శ్రీజ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, నమ్మసాని అరవింద్ ఇన్సిడెంట్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, కోమటి మధుకర్ మెకానికల్ ఇంజనీరింగ్ ఎనిమిది మంది టాపర్స్ ను సత్కరించడం జరిగింది. విశ్రాంత ఇంజనీర్స్ కు సన్మాన గ్రహీతలు ఏం. ప్రభాకర్ రిటైర్డ్, అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ ఎలక్ట్రిసిటీ, బాబు రామ్ నాయక్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పంచాయతీరాజ్, టి. సుధీర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోడ్స్ భవనాలు, భోజ దాస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నీటిపారుదల శాఖ, వీరిని ఘనంగా సత్కరించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
16-09-2024


## దుబ్బ హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ గవర్నమెంట్ హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ పాఠశాలలో 1999 - 2000 సంవత్సరంలో వారికి పాఠాలు బోధించిన అప్పటి ఉపాధ్యాయులైన పోచాద్రి, విష్ణు వర్ధన్, శకుంతల, గంగయ్య, బాల్ చందర్, దయానంద్, సుమన, శివ లీల ను పూర్వ విద్యార్థులు సాదరంగా ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 1999 - 2000 బ్యాచ్ విద్యార్థులు పాల్గొని ఆరోజుల్లో పాఠశాలలో గడిపిన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయుల అమూల్యమైన సందేశాలు తెలియజేసిన అనంతరం ఉపాధ్యాయులతో కలిసి భోజనం విందులో పాల్గొన్నారు. తదనంతరం సాయంత్రం 6 గంటలకు పూర్వ విద్యార్థుల ఆట, పాటలతో ఎంతో ఉత్సాహంగా ఉత్సాహంగా గడిపారు.

# చేతివాటం ప్రదర్శిస్తున్న గ్యాస్ డెలివరీ బాయ్స్

**పక్కదారి పడుతున్న గ్యాస్ సిలిండర్స్**

**డెలివరీ సమయంలో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న వైనం**

**సమస్యను విన్నవించుకుందామని గ్యాస్ వినియోగదారులు కాల్ చేస్తే లిఫ్ట్ చేయని గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



గ్యాస్ సిలిండర్ ఇది నగరంలో నివసిస్తున్న ప్రతి ఇంటిలోనూ ముఖ్య భూమిక పోషిస్తుంది. భర్తను ఆఫీసుకు పంపించాలన్న, అబ్బాయి కాలేజీకి వెళ్లాలన్న, అమ్మాయిని స్కూలుకు పంపాలన్న గృహిణి వంట చేసి లంచ్ బాక్స్ పంపించవలసి ఉంటుంది. ఉదయం లేచింది మొదలు రాత్రి నిద్రించే వరకు ప్రతి ఇంటి గృహిణికి గ్యాస్ సిలిండర్ తో ఉండే అవినాభావ సంబంధం ఎంతో. కస్టమర్ గ్యాస్ సిలిండర్ కోసం ఆన్లైన్ లో బుక్ చేస్తే సంబంధిత గ్యాస్ ఏజెన్సీకి సంబంధించిన గ్యాస్ డెలివరీ బాయ్ సిలిండర్ ను ఇంటికి సకాలంలో డెలివరీ చేయవలసి ఉంటుంది. ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్ కోసం ఆన్లైన్ లో బుక్ చేస్తే సకాలంలో గ్యాస్ సిలిండర్ అందించవలసిన గ్యాస్ డెలివరీ బాయ్స్ బ్లాక్ లో అమ్ముకొని డబ్బులు సొమ్ము చేసుకుంటూ గ్యాస్ బుక్ చేసిన వినియోగదారులకు తీరికగా డెలివరీ చేస్తున్నారని ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇటీవల హయత్ నగర్ లోని ఓ గ్యాస్ ఏజెన్సీలో కస్టమర్ గా ఉన్న ఓ వ్యక్తి గ్యాస్ బుక్ చేసుకోవడం జరిగింది. మూడు నాలుగు రోజుల అనంతరం గ్యాస్ సిలిండర్ రాకపోయినా తమకు గ్యాస్ డెలివరీ చేసినట్లుగా సెల్ ఫోన్ కు మెసేజ్ రావడంతో ఆశ్చర్యపోయిన సదరు కస్టమర్ గ్యాస్ డెలివరీ బాయ్ కి ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. విషయం తెలుసుకుందామని సదరు గ్యాస్ ఏజెన్సీకి వెళ్లిన కస్టమర్ ఏజెన్సీ సిబ్బందిని అడిగితే మీకు అప్పుడే గ్యాస్ సిలిండర్ డెలివరీ అయింది అంటూ చావు కబురు చల్లగా చెప్పినట్లు చెప్పడంతో నోరు వెళ్లబెట్టడం కస్టమర్ వంతయ్యింది. తమకు గ్యాస్ డెలివరీ చేయకముందే ఎలా మెసేజ్ వస్తుందని సదరు గ్యాస్ డెలివరీ బాయ్ తమకు రావలసిన గ్యాస్ సిలిండర్ బ్లాక్ లో అమ్ముకుంటున్నాడనే అనుమానం తమకుందని ఈ విషయంపై గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని అడిగితే ఎక్కడ అమ్ముకుంటున్నాడో వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకో అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం కొసమెరుపు. ఇంకా కొందరు గ్యాస్ డెలివరీ బాయ్స్ తీరు వేరు గ్యాస్ డెలివరీ చేసే సమయంలో గ్యాస్ బిల్లు ఇవ్వకుండా బిల్లులో ఉన్న ధర కన్నా ఎక్కువగా వసూలు చేస్తున్నారని, మరికొందరు డెలివరీ బాయ్స్ బిల్లులో ఉన్న ధర కన్నా 50 రూపాయలు అధికంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని ఇవ్వని పక్షంలో మరొకసారి గ్యాస్ బుక్ చేస్తే సకాలంలో డెలివరీ చేయకుండా తాత్సారం చేస్తూ కస్టమర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్యాస్ డెలివరీలో తమకు ఎదురయ్యే సమస్యలను గ్యాస్ ఏజెన్సీ దృష్టికి తీసుకువెళ్లాలని ల్యాండ్ నెంబర్స్ కు కాల్ చేస్తే కనీసం కాల్ లిఫ్ట్ కూడా చేయడం లేదని కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు అన్ని గ్యాస్ ఏజెన్సీలో ఇదే సమస్య ఉన్నదని సంబంధిత అధికారులు స్పందించి గ్యాస్ డోర్ డెలివరీ సమయంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గ్యాస్ వినియోగదారులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులకు క్రీడా దుస్తుల అందజేత



**దాతగా ముందుకు వచ్చిన మానస స్వచ్ఛంద సేవ సంస్థ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన జిల్లా జట్లకు మానస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు అందజేశారు. హైదరాబాదులోని రమ్య గ్రౌండ్స్ కూకట్పల్లి లో జరిగిన 43వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఎంపికైన ఉమ్మడి నిజాంబాద్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ హై స్కూల్ మోర్తాడ్ లో నిర్వహించిన శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముగింపు కార్యక్రమంలో మానస స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మానస గణేష్ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్ క్రీడాకారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు రవీందర్, రవి రాజ్, రాము, దీపిక, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్యకు ఘనంగా పూజలు నిర్వహించిన ఆకవరం దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ 1లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొలువైన గణనాథుడు భక్తుల చేత నిత్యం విశేష పూజలు అందుకుంటున్నాడు. ఈ సందర్భంగా ఆదివారం ఆకవరం సౌజన్య,మత్స్యగిరి చారి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి గణపయ్య ను రంగు రంగుల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య చారి, రాములమ్మ, నాగశ్రీ,ఉమా మహేశ్వరి,ధనుష్ చారి,మహి తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్కార్ నయన్‌కు జె సి ఐ జాతీయ అధ్యక్షునిచే సత్కారం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్‌నగరానికి చెందిన జిల్కార్ నయన్ జె సి ఐ జోన్ 12 లో జె సి ఐ వీక్ జోన్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. జె సి ఐ ఇండియా అధ్యక్షుడు రీకేశ్ శర్మ జాతీయ పిన్ తో సత్కరించారు. అదే విధంగా పి ఆర్ జోన్ అధికారి నిఖిల్ గుండా జెసిఐ ఇందూర్ నిర్వహించిన పబ్లిక్ రిలేషన్స్ కు సంబంధించిన సేవల కార్యక్రమాలకు, ఇతర సమాజిక సేవలకు, ఇంధూర్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ కు ఉత్తమ ప్రతిభ పరశంస పాత్రలను జాతీయ అధ్యక్షుని ద్వారా అందచేశారు. కార్యక్రమంలో జాతీయ అధికారులు, రమేష్ దడిగల, వినయ్ మెహతా, విధి గుప్త, కిరణ్ బంటు, జోన్ అధ్యక్షుడు గోవింద్ కాంకాని, శ్రేయ దీక్షిత్, జయంత్ పాల్గొన్నారు.

## నాగం జనార్దన్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీగాల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగం జనార్ధన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా పరామర్శించారు. ఆరోగ్య సమస్య అనంతరం కోలుకుంటున్న నాగం ను పరామర్శించి ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు. కేటీఆర్ వెంట మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, పలువురు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని అన్న సమారాధన

**పాల్గొన్న బిఆర్ఎస్ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బాలాజీ నగర్, కెపిహెచ్ బి డివిజన్ లో కూకట్పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పలు అన్న సమారాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి, పవన్ కుమార్. సత్య ప్రకాష్. శరత్. లక్ష్మణ్. పాతూరి గోపి. సాయి శ్రీనివాస్. రాజేష్ రాయ్. రెడ్డి. . దోనేపూడి ఆకాష్. వంశీకృష్ణ. సత్యనారాయణ రెడ్డి. వాసు. మహేష్. మురళి. శివ. రంగ మోహన్. అంకాల రాజు. వలవల నాయుడు. బాలాజీ.భవాని. రమ. పున్నారావు. వేణు. పెద్దిరాజు.రవి. శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు...

## బొమ్మ మహేష్ కుమార్ ప్రమాణ స్వీకార మహోత్సవనికి తరలిన కాంగ్రెస్ దళం..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన బొమ్మ మహేష్ కుమార్ ప్రమాణ స్వీకార మహోత్సవనికి తరలిన కూకట్ పల్లి కాంగ్రెస్ దళం..కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో బాలానగర్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు..భారీ ర్యాలీతో గన్ పార్కుకు బయలు దేరి, అనంతరం అక్కడి నుండి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటుగా పాదయాత్రగా వెళ్లి గాంధీభవన్లో జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కానున్న, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు..

## సేవా గణపతికి ఘనంగా దీపార్చన కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ఇందూరు యువత సేవా సంస్థ కార్యాలయంలో సేవా గణపతిని నెలకోల్పుకోని సేవా గణపతి ఉత్సవ కమిటీ నిర్వహణలో 3వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తుంది. నవరాత్రుల్లో 9వరోజు పూజా కార్యక్రమాల్లో భాగంగా సేవా గణపతికి దీపార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కోరికలు తీర్చే సేవా గణపతిగా స్వామి వారిని 9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ దీపార్చన కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## పాతికేళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకచోట కలిసిన వేళ..

**బీర్కూర్‌లో 1999-2000 బ్యాచ్ పది విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

అప్పట్లో పాఠశాలలో చేసిన చిలిపి పనులు, అల్లర్లు, చిన్ననాటి జ్ఞాపకాలను పాతికేళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనంతో నెమరు వేసుకున్నామని పూర్వ విద్యార్థులు ఆనందంగా తెలిపారు. వివరాల్లోకి వెళితే.... బాన్సువాడ డివిజన్ లోని బీర్కూర్ ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో 1999-2000 బ్యాచ్ కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. ఇక్కడ విద్యాభ్యాసం చేసి స్థానికంగా, దూర, ఆయా ప్రాంతాలలో స్థిరపడ్డ వారంతా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంతో ఒకచోట కలుసుకొని ఒకరికి ఒకరు తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. అప్పటి గురువులను మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలను అడిగి వారు విద్యాబుద్ధులు నేర్పడంతోనే తాము ఆయా వ్యాపారాలు, ఉద్యోగాలు, తదితర వాటిల్లో స్థిరపడ్డామని వారిని జీవితాంతం గుర్తుంచుకుంటామని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా ఆత్మీయ సమ్మేళన



కార్యక్రమం లో పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణమంతా సంతోష సాగరంలో తేలియాడి, అప్పటి జ్ఞాపకాలు తిరిగిరానివని పలువురు పూర్వ విద్యార్థులు ఆనందభాష్పాలతో పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు ఒకరి యోగక్షేమాలు మరొకరు కనుక్కొని రాబోయే రోజుల్లో ఏది ఉన్న కలిసిమెలిసి ముందుకు సాగుదామని ఒకరికి ఒకరు భరోసా ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణ, మేకల విట్టల్, ప్రసన్నలత, విద్యార్థులు ఉమేష్ జెట్టి, రాము, శ్రీనివాస్, రాజు, రత్న ఆనంద్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ నిమజ్జనంలో అపశృతి.. చెరువులో మునిగి యువకుడి మృతి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మేడ్చల్ మండలంలో గణేశ్ నిమజ్జనంలో అపశృతి దొర్లింది. వినాయక విగ్రహాన్ని నిమజ్జన చేసేందుకు వెళ్లిన యువకుడు నీటిలో మునిగి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మండలంలోని రాజుబొల్లారం తండా మాజీ సర్పంచ్ మాంగ్య నాయక్ తన నివాసం వద్ద ఏర్పాటు చేసి వినాయక విగ్రహాన్ని నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణనాధుడిని నిమజ్జనం చేసేందుకు అందరూ చెరువు వద్దకు చేరుకున్నారు. ఇదే క్రమంలో రాజబొల్లారం తండా గ్రామానికి చెందిన కరంతోడ్ సురేందర్ (26) ఒక మట్టి విగ్రహాన్ని తీసుకొని చెరువులోకి ప్రవేశించాడు. ప్రమాదవశాత్తు చెరువు నీటిలో మునిగి మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కనకగిరి గుట్టలో కలెక్టర్ అడవిలో 8 కి.మీ కాలి నడక







టైమ్స్ ఆఫ్ వార్త – చంద్రుగొండ

ఆదివారం రోజున జిల్లా కలెక్టర్ అడ్వెంచర్ చేశారు. ఉదయం 6 గంటలకే చంద్రుగొండ మండలం బెండాలపాడు అడవులకు చేరుకున్న కలెక్టర్ ఎవ్వరికీ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కేవలం స్థానిక ఆదివాసులతో కలసి బెండాలపాడు అడవుల్లో 8 కి.మీ దూరం నడుస్తూ కనకగిరి కొండలను ఎక్కుతూ ప్రకృతిని ఆస్వాదించారు. కొండలపై ఉన్న కాకతీయ రాజుల స్థావరాలను, కొనేరులను, దేవాలయాలను సందర్శించారు. ఆదివాసులు తయారు చేసిన వెదురు వస్తువులను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఈరోజు తాను ఒక అద్భుతమైన ప్రదేశాన్ని చూశానని అన్నారు. విహార యాత్రల కోసం వేరే రాష్ట్రాలు, దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, బెండాల పాడు అటవీ ప్రాంతం ఒక అద్భుత విహార యాత్ర ప్రాంతమని అని అన్నారు. చక్కటి వాతావరణం తో పాటు కల్మషం లేని ఆదివాసులను చూసి మనసు ప్రశాంతంగా ఉంటుంది అన్నారు. ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చేయడం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. అతి త్వరలోనే ఈ ప్రాంతం రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఒక అద్భుత పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.

## మళ్లీ తెరపైకి జమిలి ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)..

దేశంలోని మూడంచెల ప్రభుత్వ వ్యవస్థకు లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు , స్థానిక సంస్థలు ప్రాతిపదిక అవుతాయి. స్థానిక సంస్థలలో మున్సిపాల్టీలు, పంచాయితీలు అనుసంధానంగా ఉంటున్నాయి. వీటిని పరిశీలించి ఇప్పుడున్న చట్టాలను సరైన విధంగా సవరించి దేశంలో ఏకకాల ఎన్నికలకు అనుమతి కల్పించేందుకు చట్టం చట్రంలోకి ఈ విషయాన్ని తీసుకువచ్చేందుకు లా కమిషన్ చర్యలు తీసుకోనుంది. దేశంలో జమిలి నిర్వహణకు ఇదే కీలకం అవుతుంది. ఇక దేశంలో ఎన్నికల తరువాత హంగ్ అసెంబ్లీలు ఏర్పడితే , అవిశ్వాస తీర్మానాలు తలెత్తితే , నెగ్గితే యూనిటీ ప్రభుత్వం ఏర్పాటుకు కూడా నిబంధనలను తీసుకురానున్నారు. దేశంలో జమిలీ నిర్వహణకు కోవింద్ కమిటీ ఎటువంటి కాలపరిమితి విధించలేదు.

### రాజ్యాంగ సవరణలు అత్యవసరం

అయితే ఇటువంటి ఎన్నికల నిర్వహణకు ఓ అమలు బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోవింద్ కమిటీ ప్రతిపాదించింది. ఇక ప్యానెల్ సూచించిన దాని ప్రకారం జమిలి నిర్వహణ జరగాలంటే ఏకంగా 18 రాజ్యాంగ సవరణలు జరగాల్సి ఉంటుంది. రాష్ట్రాల అసెంబ్లీల ఆమోద ముద్ర అవసరం లేని రీతిలో ఉండేవే ఈ సవరణలలో ఎక్కువగా ఉన్నాయి. దీనితో లా కమిషన్ సంబంధిత ఎన్నికల ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు వీలేర్పడుతుంది. ఇక ఈ ఎన్నికల ప్రక్రియకు రాజ్యాంగ సవరణ బిల్లు అత్యంత పరీక్షా ఘట్టం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## చైతన్య కాలనీలో గణేష్ మండపం వద్ద భజన మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం రాత్రి సన్నిధానం చైతన్య కాలనీలో భజన నిర్వహించారు. గణేష్ మండపం వద్ద భజన నిర్వహించడం పట్ల పలువురు భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయ్యప్ప సేవా సమితి వారు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి భజన బృందం ప్రతినిధులతో పాటు మండపం నిర్వాహకులు, మహిళలు, భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా వినాయక నిమజ్జన శోభయాత్రలు...

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం గణనాథుని నిమజ్జన శోభయాత్రలు శోభాయమానంగా కొనసాగాయి.నిమజ్జనం సందర్భంగా రథాలను పూల మాలలతో,లైట్లతో ఆకర్షణీయంగా అలంకరించారు. గ్రామాలలోని వీధుల గుండా తిరుగుతూ నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమాలను నిర్వహించారు.ఈమేరకు ఎడపల్లితో పాటు జన్కంపేట,బాపునగర్, ఏయార్పి క్యాంప్, జంలం, పోచారం, దుబ్బాతండా, అంబెం, మంగల్ పహాడ్, వడ్డేపల్లి, ధర్మారం, తదితర గ్రామాలలో వినాయక నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు భారీగా అన్నదానాలు, లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. ఆయా మండపాల వద్ద లడ్డూ వేలం పాటలో భక్తులు పోటీ పడి లడ్డూలను దక్కించుకున్నారు.వినాయక నిమజ్జనం రథాల ముందు యువకులు,మహిళలు, పిల్లలు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.ఆదివారం రాత్రికి మొదలైన శోభయాత్ర సోమ వారం ఉదయం వరకు కొనసాగింది. ఆయా గ్రామాల్లోని చెరువుల్లో గణనాథుని నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల మాజి సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడే నాయకులకు భవిష్యత్తు ఉంటుంది

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



కాంగ్రెస్ పార్టీలో అంచలు ఆలంచగా ఎదిగిన రాష్ట్ర బీసీ నాయకుడు రాష్ట్ర టి పీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలైన రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు జితేందర్ ఆధ్వర్యంలో రాష్ట్రజనరల్ సెక్రటరీ గాంధీభవ ఇన్చార్జ్ సద్గుణ రావు రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ ముందుగా టిపీసీసీ అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రమాణ స్వీకార పత్రాన్ని అందచేశారు. ముందుగా పార్టీ సాంప్రదాయ సిద్ధంగా సేవాదళ్ నాయకులు కాంగ్రెస్ జెండా టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీభవన్‌కు మంత్రులు వారానికి రెండు సార్లు వచ్చి ప్రజల విన్నపాలను తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఇప్పటికే ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించిందని,గ్యాస్ గ్యాస్ సిలిండర్ పై రూ.500ల మాఫీ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్ రాజేష్ సుబ్బారు శ్రీనివాస్ అంజి గౌడ్ సోమ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వినాయక మండపాన్ని దర్శించుకున్న బీసీ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



వినాయక నవరాత్రుల ఉత్సవాలు భాగంగా కూకట్ పల్లి ఆదిత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భూమయ్య నిరంజన్, జ్యోతి శీను, ఏఈ శీను, సీఎం సీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజా, అన్న ప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర, మున్నూరు కాపు సంఘం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్.వి మహేందర్ కుమార్ పటేల్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం తీసుకొని ఆ విగ్నేశ్వరుని కృపకు పాత్రులు అయినారు, ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళా సోదరీమణులు సుకన్య, శైలజ, ఉమారాణి, మమత, పద్మావతి, రమ, జయ తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు...

## గణపతి నవరాత్రి ఉత్సవాలులో భాగంగా గణనాధుని దర్శించుకున్న మంత్రి సీతక్క..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



గణపతి నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా, ఆదివారం కెపిహెచ్బి డీమార్ట్ రోడ్ లో గణేష్ గ్రౌండ్ లోకి ఫిఫ్త్ ఫేస్ అసోసియేషన్ సభ్యులు అన్నదాన కార్యక్రమానికి మన తెలంగాణ మంత్రివర్యులు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మినిస్టర్ దన్నసరి అనసూయ , (సీతక్క) అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల మైఖేల్ ,రేష్మ ,దిండి అరవింద్ రెడ్డి, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్,శేషగిరి నాయుడు, అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్ కుమార్, చైతన్య వర్మ, తదితరులు పాల్గొన్నారు.. మహిళలు భారీ ఎత్తున తరలివచ్చారు..

## గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన సబ్ కలెక్టర్..

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి..

సబ్ కలెక్టర్ వికాస్ మహతో..

టైమ్స్ ఆఫ్ వార్త – బోధన్





ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ను జరుపుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ప్రజలకు సూచించారు. ఆదివారం సాయంత్రం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గణేష్ నిమజ్జన శోభాయాత్రను సబ్ కలెక్టర్ వికాస్ మహతో చేతుల మీదుగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. వినాయకు నికి ఎంతో భక్తి శ్రద్దలతో నవరాత్రులు పూజలు నిర్వహించి కనులపండుగగా గణేష్ నిమజ్జన శోభా యాత్రను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రతి విగ్రహం నిమర్జనం వీలైనంత త్వరగా బయలుదేరాలని, వాహనాలపై పరిమితికి మించి భక్తులు వెళ్లకూడదని తెలిపారు, ఊరేగింపు సమయంలో కరెంటు తీగలను గమనించి వాహనాన్ని నడపాలని సూచించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నిమజ్జనం రూట్లలో విద్యుత్ శాఖ, ఆర్ అండ్‌బీ శాఖల, ఇతర శాఖల సమన్వయంతో నిమజ్జనోత్సవం సాఫీగా సాగేలా చర్యలు చేపట్టామనీ, గణేష్ నిమజ్జనం చేయుటకు భద్రతాపరమైన పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ, ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, నాయకులు గంగాధర్ రావు పట్వారీ, హరికాంత్ చారి, బాగారెడ్డి, సాయిరెడ్డి, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

శాంతియుతంగా జరుపుకునేందుకు ప్రజలందరూ సహకరించాలి

నిమజ్జన సమయంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించి ట్రాఫిక్ మళ్లింపు కోసం ప్రకటనలు చేశాం

8 ఫీట్ల కంటే ఎత్తుగా ఉన్న విగ్రహాలు ఉమ్మెడలో నిమజ్జనం చేయాలి

హైదరాబాద్, కామారెడ్డి, జగిత్యాల్, ఇతర జిల్లాలకు చెందిన వినాయకులను సైతం ఉమ్మెడ లోనే నిమజ్జనం చేయాలి

నిమజ్జనానికి ఎటువంటి సౌండ్ సిస్టం కు అనుమతి లేదు

ప్రజల ఆరోగ్యాల దృష్ట్యా డీజే లు ఏర్పాటు చేసే వారిపై చర్యలు తప్పవు

విలేకరుల సమావేశంలో మల్టీ జోన్ 1 ఐ.జి.పి ఎస్. చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైమ్




నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిదిలోని గణేష్ నిమజ్జనోత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునే విధంగా ప్రజలందరూ సహకరించాలని మల్టీ జోన్ 1 ఐ.జి.పి ఎస్. చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. ఆదివారం నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పర్యటించారు. ముందుగా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఇందులో భాగంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు ఓం గణేష్ మండలి లో పూజా కార్యాక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వచ్చిన స్నేహ సొసైటీ, సామన్య ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించారు. వినాయక నిమర్జనం నేపథ్యంలో నగరంలోని టౌన్ పోలీస్ స్టేషన్ లో పర్యవేక్షించి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతకల్లోహాలు సృష్టించే కొందరు రౌడీషీటర్లను బైండోవర్ చేసి చర్యలు చేపట్టామని, నిమజ్జనానికి సంబంధించి అన్ని పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టి పికెట్లు కూడా వేశామని తెలియజేశారు. నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించి ట్రాఫిక్ మళ్లింపు కార్యక్రమాల కోసం పత్రిక ప్రకటనలు కూడా విడుదల చేశామని తెలిపారు. నగరంలోని చిన్న విగ్రహాలు వినాయక బావిలో, మద్యస్థంగా ఉండే విగ్రహాలను బాసరా గోదావరి నదిలో నిమజ్జనం చేయాలని, 8 ఫీట్ల కన్న ఎక్కువ ఎత్తు గల విగ్రహాలు జాన్కంపేట్ నవిపేట్ వద్ద రైల్వే ఎలక్ట్రిక్ లైన్ ఉన్నందు వలన రైల్వే వారు లేవల్ బీమ్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. కావున 8 ఫీట్ల కన్న ఎక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలను బాసరకు వెళ్లేందుకు ఇబ్బంది అవుతున్నందున బాసరకు కొద్ది దూరంలో ఉన్న నందిపేట్ మండలం ఉమ్మెడ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. 8 ఫీట్లకన్న ఎక్కువ ఎత్తు గల విగ్రహాలు మాక్లూర్ మండలం మీదుగా నందిపేట్ మండలం లోని ఉమ్మెడకు వెళ్లాలన్నారు. హైదరాబాద్, కామారెడ్డి జగిత్యాల్, ఇతర జిల్లాల నుంచి వచ్చేవారు నందిపేట మండలం ఉమ్మెడ వద్ద నిమజ్జనం ఏర్పట్లు చేయడం జరిగిందని, కావున ప్రజలందరూ పోలీస్ వారితో సహకరిస్తూ నిమజ్జనం చేయాలని కోరారు. వినాయకుల ఊరేగింపులో ఆకతాయిలను జేబు దొంగలను నియంత్రించడానికి క్రైమ్, స్పెషల్ బ్రాంచ్, షీ టీమ్ లను మఫ్టీలో పోలీసు భద్రత సిబ్బంది ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అందుకు సి.సి కెమెరాల నిఘా నేత్రాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి సౌండ్ సిస్టమ్ లకు ఎలాంటి అనుమతి లేదని, డి.జే లు పెట్టే గణేష్ మండలి సభ్యుల పై తగిన చర్యలు తీసుకొని, నిమర్జనం నిర్వహించాలని ఆయన హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎవరికీ ఆటంకం కలగకుండా భారీ శబ్దాలు చేసే సౌండ్ సిస్టంలకు ఎలాంటి అనుమతి లేదని హెచ్చరించారు. ప్రజలు వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో పోలీస్ సిబ్బందికి సహకారాలతో నిమర్జనాలు చేపట్టాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 2000 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.అనంతరం నెహ్రూపార్క్ వద్ద గణేష్ శోభయాత్ర రూట్ మ్యాప్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్, అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) కోటేశ్వర రావ్, అదనపు డి.సి.పి (ఎ.ఆర్) శంకర్ నాయక్, నిజామాబాద్, ఆర్మూర్ , బోధన్, స్పెషల్ బ్రాంచ్, ఎ.ఆర్, ట్రాఫిక్, సి.సి.ఆర్.బి, ఎ.సి.పిలు రాజా వెంకట్ రెడ్డి, బస్వారెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్ రావు, నాగయ్య, నారాయణ, రవీంధర్ రెడ్డి, సి.ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
16-09-2024


## రైతు వేదిక సాక్షిగా

# చందుపట్ల పిఎసిఎస్ బ్యాంక్ సీఈవో, చైర్మన్ పాలకవర్గం నిర్బంధం

- ●భువనగిరి తహసిల్దార్, ఎస్‌బిఐ మేనేజర్ చొరవతో చెరవీడిన పిఎసిఎస్ సిఇవో,చందుపట్ల చైర్మన్ పాలకవర్గ సభ్యులు
- ●2989 మంది రైతుల రుణమాఫీకి ప్రభుత్వం మంజూరు చేసింది 7.03 లక్షల కోట్లు ఏస్‌బి ఐలో డిపాజిట్
- ●అధికారులు ఎంపిక చేసింది కేవలం 949 మంది?
- ●చందుపట్ల పిఎసిఎస్ అధికారులు రైతుల రుణాలను రీషెడ్యూల్ చేయకపోవడంతో సిక్ అకౌంట్లగా మారిన రైతుల అకౌంట్లు
- ●నేటికీ ప్రభుత్వ రుణమాఫీ పొందని చందుపట్ల రైతులు?

రుణాల రీ షెడ్యూల్ బాధ్యత ఎస్‌బిఐ మేనేజర్ దే ?

- ●లేదు లేదు చందుపట్ల పిఎసిఎస్ సీఈఓ దే అని ఆరోపణలు ప్రత్యారోపణలు?
- ●కాలయాపనలో నష్టపోతున్నది చందుపట్ల రైతులే?
- ●ఆలస్యంగా వెలుగు చూసిన చందుపట్ల అధికారులు చైర్మన్ నిర్బంధ విషయం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి


రైతు వేదిక కార్యాలయంలో చందుపట్ల పిఎసిఎస్ సీఈవో, చైర్మన్ పాలకవర్గం సభ్యులను లోపల వంచి నిర్బందించిన రైతులు..


అధికారులను నిర్బంధించిన విషయం తెలుసుకున్న భువనగిరి తహసిల్దార్, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ రైతులను సముదాయిస్తున్న దృశ్యం..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రైతు రుణమాఫీ పథకం అధికారుల అలసత్వం బ్యాంక్ అధికారులు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా ఆటకెక్కింది. ఈ విషయం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల పిఎసిఎస్ సొసైటీ పరిధిలో సుమారు 3200 మంది రైతులను వ్యవసాయ శాఖ అధికారులు రుణమాఫీకి అర్హులని గుర్తించారు అందులో 2989 మంది రైతులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీకి అర్హులని సంబంధిత భువనగిరి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ పంపారు. ఇందుకుగానూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల రుణమాఫీకి కావలసిన 7.03 కోట్ల రూపాయలను భువనగిరి ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ లో డిపాజిట్ చేసింది. రుణమాఫీకి అర్హత పొందే విధి విధానాలను ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా వ్యవసాయ శాఖ అధికారులకు పంపింది. అదేవిధంగా ఆయా గ్రామాల్లోని సొసైటీ సీఈఓ లకు, చైర్మన్ పాలకవర్గాలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ అందించేందుకు మార్గదర్శకాలను నిర్దేశించింది. భువనగిరి మండలం పరిధిలోని చందుపట్ల గ్రామంలో కలిగి ఉన్న పి ఏ సి ఎస్ సొసైటీ సీఈవో, చైర్మన్ పాలకవర్గాలు వారి పరిధిలో గుర్తించిన అర్హులైన 2989 రైతులు గతం లో ఆయా బ్యాంకుల నుండి పొందిన రుణాల మాఫీ పొందే అర్హత కలిగి ఉన్నారు. అయితే ఇక్కడనే చందుపట్ల పిఎసిఎస్ సొసైటీ సీఈవో, చైర్మన్, పాలకవర్గాలు ప్రారంభించిన అలసత్వం కారణంగా వేరే ఆత్మది రుణమాఫీకి అర్హత పొందిన రైతులు అగర్వాల్ ఎదురుచూస్తున్నారు. చందుపట్ల సొసైటీ చైర్మన్ ఎం ఎల్ ఎన్ రెడ్డి తో మాట్లాడగా తమ సొసైటీ భువనగిరి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి సుమారు 40.50 కోట్ల రైతు రుణాలను తీసుకుంటుందని ఆయన తెలిపారు. రుణాలు తీసుకున్న రైతుల ఖాతాలలో ఎప్పటికప్పుడు బ్యాంక్ అధికారులు సొసైటీ సి ఈ ఓ తో అనుసంధానం చేసుకుంటూ వడ్డీని ఎప్పటికప్పుడు రైతులు ఉండి వసూలు చేసి బ్యాంకు జమ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భువనగిరి అధికారులు ఎప్పటికప్పుడు వడ్డీలు జమ చేసుకుంటూ రైతుల అకౌంట్లో అప్డేట్ చేసుకుంటూ ఉంచాల్సి ఉంటుంది. 2898 రైతుల అకౌంట్స్ లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు నాన్ పర్ ఫార్మెన్స్ ఆఫ్ అకౌంట్ గాలు పేర్కొనడం చందుపట్ల రైతులు ప్రభుత్వం మందూర్ చేసిన మొత్తం నుండి లబ్ది పొందలేకపోతున్నారు. టెక్నికల్ లోపమని సొసైటీ చైర్మన్ వాపోతుండగా, లేదు లేదు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2 లక్షల రుణమాఫీ పథకం ప్రవేశపెట్టి ఎంతో కాలం అవుతున్న వ్యవసాయ శాఖ అధికారులు, పిఎసిఎస్ సీఈవో తో పాటు అధికారులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భువనగిరి శాఖలో పనిచేస్తున్న ఫీల్డ్ అధికారులను, చీఫ్ మేనేజర్ ను కలిసి ఈ సమస్యను ఎప్పుడూ పరిష్కరించటంలో విఫలం కావడంతో చింతపట్ల గ్రామానికి చెందిన వేలాది మంది రైతులు అధికారులపై తిరగబడ్డారు, రైతు రైతు ద్వారా రుణమాఫీ సమస్యపై చర్చలు జరుపుతున్న తరుణాన ఓపిక నశించిన అన్నదాతలు పిఎసిఎస్ అధికారులను, చైర్మన్ పాలకవర్గాన్ని రైతు వేదిక ఆఫీసులో వేసి తాళం పెట్టి మందించారు. నాలుగు గైదు గంటలు అవుతున్నప్పటికీ ఎటువంటి ఇష్టపందన లేకపోవడంతో, జిల్లా అధికారులకు ఈ విషయం తెలిసింది, హుటాహుటిన భవానికి తాసిల్దార్ తో పాటు భువనగిరి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ను చందుపట్ల గ్రామానికి పంపింది. బ్యాంక్ రూల్స్ ప్రకారము తాము చేసే ప్రయత్నం చేస్తామని సమయం ఇస్తే బొంబాయి లోని హెడ్ ఆఫీస్ అధికారులతో సంప్రదించి రుణమాఫీ రైతు పొందేందుకు మార్గం సుగమం చేస్తామని హామీ ఇవ్వడంతో వారిని నిర్బంధచెర నుండి విడిచిపెట్టారు. ఈ విషయంలో చందుపట్ల పి ఎ సి ఎస్ సొసైటీ అధికారులు, ఎస్ బి ఐ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారుల మధ్య పొంతన లేకపోవడంతో రైతులు నష్టపోయే పరిస్థితులు పొంచిఉన్నాయి.సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ లబ్ధిని చందుపట్ల రైతులు పొందే విధంగా చర్యలు చేపట్టాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

## బీసీల లెక్క తేలాకే స్థానిక సంస్థల ఎన్నికలు!

(మొదటి పేజీ తరువాయి)..

జడ్పీటీసీలు, జడ్పీ చైర్మన్లు, ఎంపీపీలు, మునిసిపల్ చైర్మన్లుగా గెలిపించుకునే బాధ్యత తనపైనా, మహేశ్‌కుమార్‌గౌడ్ పైనా ఉందన్నారు. ఈ విషయంలో తామిద్దరమూ సమన్వయం చేసుకుని ముందుకుపోతామని తెలిపారు. ఇప్పటిదాకా జరిగిన ఎన్నికలు నాయకులకు సంబంధించినవని, ఇకపై జరిగే ఎన్నికలు.. కాంగ్రెస్ జెండాలు మోసిన కార్యకర్తలకు సంబంధించినవని పేర్కొన్నారు. కార్యకర్తలను గెలిపించాల్సిన బాధ్యత తామందరిపైనా ఉందని, వారి గెలుపు కోసం తమ ఎన్నికల కంటే ఎక్కువగా కష్టపడతామని చెప్పారు.

### ఒక్కొక్కటిగా గ్యారెంటీల అమలు

తాను 2021లో టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లానని, ఇంద్రవెల్లి వేదికగా సమరశంఖం పూరించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చామని రేవంత్‌రెడ్డి తెలిపారు. తానొకవైపు, భట్టి విక్రమార్క మరోవైపున పల్లె పల్లెనా పాదయాత్ర చేశామని గుర్తు చేశారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటప్రకారం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేశామన్నారు. రాష్ట్రంలోని 23 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి వ్యవసాయం పండుగ అని నిరూపించామన్నారు. తుక్కుగూడ సభలో సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. పంద్రాగస్టు లోగా రూ.2 లక్షల మేరకు రైతు రుణమాఫీ చేస్తానని యాదగిరిగుట్ట నరసింహస్వామి సాక్షిగా ప్రకటించి.. ఇచ్చిన మాటప్రకారం భద్రాద్రి రాములవారి సాక్షిగా పంద్రాగస్టున అమలు చేశామని సీఎం రేవంత్ అన్నారు. "పంద్రాగస్టు కల్లా రూ.2 లక్షల రుణమాఫీ అమలైతే రాజీనామా చేస్తానని బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు సవాల్ చేశాడు. ఆ సన్నాసి ఇప్పుడు ఎక్కడ దాక్కున్నాడు?" అని ప్రశ్నించారు. రూ.2 లక్షల పైన రుణం ఉన్న రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రూ.2 లక్షల పైన ఉన్న రుణాన్ని బ్యాంకులో చెల్లించాలని, మరుక్షణమే ఆ రూ.2 లక్షలు ఆయా రైతుల ఖాతాలో వేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాబోయే పంట నుంచి సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని సీఎం ప్రకటించారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం.. అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలకు సంబంధించిన నియామక పత్రాలు ఇచ్చామన్నారు. మరో 35 వేల ఉద్యోగాలకు సంబంధించి నోటిఫికేషన్లు విడుదల చేశామని, ఈ ఏడాది చివరికల్లా ఆ ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తమదని అన్నారు. నిరుద్యోగులకు నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామని తెలిపారు. దేశంలో 140 కోట్ల మంది జనాభా, అందులో 50 శాతం యువత ఉన్నా.. ఒలింపిక్స్‌లో ఒక్క పతకం కూడా రాకపోవడం అవమానం కాదా? అని ప్రధాని మోదీని సీఎం ప్రశ్నించారు. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం దీక్ష పూనిందని, త్వరలో రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 2028 ఒలింపిక్స్‌లో దేశం తరఫున బంగారు పతకాలు సాధించే బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇక రీజినల్ రింగ్ రోడ్డును తీసుకువచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని, ముచ్చర్లలో ఫోర్త్ సిటీని అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను జోడెద్దుల్లా ముందుకు తీసుకెళ్లేందుకుగాను పూర్తి సమయాన్ని పార్టీకి కేటాయించే అధ్యక్షుడు ఉండాలని అధిష్ఠానాన్ని తాను కోరానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అధిష్ఠానం అన్నివిధాలా ఆలోచించి బలహీన వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో తనదైన పాత్ర పోషించిన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను అధ్యక్షుడిగా నియమించిందన్నారు. మొన్నటి ఎన్నికల్లో గెలుపు సెమీ ఫైనల్స్ మాత్రమేనని, ఫైనల్స్ 2029లో ఉంటాయని సీఎం చెప్పారు. ప్రధాని మోదీని ఓడించి రాహుల్‌గాంధీని ప్రధానిని చేసినప్పుడే ఫైనల్స్‌లో కాంగ్రెస్ గెలిచినట్లని వ్యాఖ్యానించారు.

## కార్వాన్ కుల్సుంపుర మహాగణపతికి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ కార్యకర్త అరుణమ్మ

### ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి, రాష్ట్ర ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుండాలి : అరుణమ్మ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హైదరాబాద్ నగరంలోనే కాదు దేశవ్యాప్తంగా గణేష్ చతుర్థికి ఒక ప్రత్యేకత ఉంది. విఘ్ననాయకుడు, పార్వతీతనయుడు వినాయక స్వామిని వివిధ రూపాలలో కొలిచి భక్తులు తరిస్తారు. తొమ్మిది రోజులు గణపతి నవరాత్రులుగా పిలువబడే ఈ పర్వదినానికి పిల్లాపాప, యువత మహిళలు చిన్న పెద్ద అందరూ అందరూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతారు. ఈ నేపథ్యంలో నగరంలోని కార్వాన్ కులుసుంపుర లో ఏర్పాటుచేసిన మహా గణపతికి బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త అరుణమ్మ కుటుంబ సమేతంగా ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణమ్మ కుటుంభ సభ్యులు సంధ్య, పద్మా, సంధ్య, స్వర్ణ ,సాహితీ, సంధ్యారాణి, యశ్వంత్ తదితరులు పాల్గొని గణనాయకుడు వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాష్ట్రం రాష్ట్ర ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగాలని కోరుకున్నట్టు అరుణమ్మ తెలియజేశారు.

## చేతబడి అనుమానంతో ఐదుగురి వధ

స్థానిక జనం చేతబడి అనుమానాలు ఓ కుటుంబానికి శాపంగా దాపురించాయి. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో ఎత్కల్ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురిని గ్రామస్తులు దారుణంగా చంపేశారు. ఈ కుటుంబం చేతబడులకు దిగుతోందని, మంత్రతంత్రాలు, తాయెత్తులతో అఘాయిత్యాలకు పాల్పడుతోందని స్థానికులు అనుమానిస్తున్నారు. ఈ అనుమానం వారిలో బలీయంగా నాటుకుపోయింది. దారుణానికి దారితీసింది. వీరిని తామే చంపేసినట్లు ఐదుగురు స్థానికులు పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోయ్యారు. ఈ కుటుంబం మంత్రాలు తంత్రాలతో సాగిస్తున్న తంతుతో తమ పిల్లలకు తమకు అన్ని విధాలుగా ముప్పు వాటిల్లిందని, వీరిని తుదముట్టించడమే సమస్యకు పరిష్కారం అనుకుని ఈ పనికిదిగామని నిందితులు పోలీసులకు తెలియచేసుకున్నారు. సంబంధిత కేసు వివరాలను సుక్మా జిల్లా ఎస్పి కిరణ్ జి చవాన్ మీడియాకు తెలిపారు. ఈ ఘటనకు మావోయిస్టులకు ఎటువంటి సంబంధం లేదన్నారు. తమ ఊరిలో వీరి చేష్టలతో కొందరు ఆస్తులు పోగొట్టుకుని రోడ్ల పాలయ్యారని , ఇంట్లో పిల్లలకు అనారోగ్యం చిక్కులు ఎక్కువ అయ్యాయని నిందితులు చెప్పారని ఎస్పి వివరించారు. దాడిలో మృతి చెందిన వారిని మౌసం కన్నా (60), మౌసం బుచ్చా , బిరి, కర్కా లచ్చి, మౌసం అర్జోగా గుర్తించారు. ఎక్తాల్ గ్రామానికే చెందిన సవ్లమ్ రాజేష్, కరం సత్యం , కుంజం ముఖేష్, పొడియం ఎకాలను పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నారు.

## పవనగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

పండుగలు ప్రజల మధ్య బంధాలను పెంచుతాయని ప్రతి పండుగ వెనుక ఒక ఆంతర్యం దాగి ఉంటుందని అందుకే ప్రతి పండుగను ప్రజలందరూ కలసి ఘనంగా జరుపుకోవాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, హయత్ నగర్ పవనగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి. సాయిలు అన్నారు. పవనగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గణపయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఈ సందర్భంగా పవనగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.సాయిలు ఆధ్వర్యంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పవనగిరి కాలనీ వాసులే కాకుండా సమీప కాలనీవాసుల చేత ఘనపయ్య నిత్యం విశేష పూజలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆదివారం పవనగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గనపయ్యకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది,మహిళలు భారీ సంఖ్యలో చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక కుంకుమార్చన,పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం గణేష్ మండపానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో సామిడి శేఖర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బి రామ్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్, నరేష్, మధుసూదన్ రెడ్డి, వినయ్ కుమార్, రామకృష్ణ, శ్రవణ్ కుమార్, రామచంద్రం, రవీందర్ రెడ్డి, దశరథం,రఘు, కిషోర్ కుమార్, సామిడి వంశి వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తిలో పట్టాభి రామచంద్రస్వామి ఆలయం వద్ద అన్నదానం

### ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్

టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



మండల కేంద్రంలో శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి దేవాలయం ఆవరణలో వినాయకునికి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ గారు.విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారికి గుడిపూడి వెంకటేశ్వరావుకి శాలువా కప్పి సన్మా మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, వీరబోయిన గంగరాజు, పెద్దబోయిన అజయ్, పెండెం రామ్మూర్తి, ముత్యాల వెంకటేశ్వర్లు,అక్కెనపల్లి రాములు,అక్కెనపల్లి నరేష్,వీరబోయిన రాములు,బత్తుల జలంధర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ ఉన్నట్టా.. లేనట్టా? : కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)..



భూములు ఇచ్చిన రైతుల్లో కూడా ఇప్పుడు గందరగోళం నెలకొని ఉందని, ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం కొనసాగిస్తుందా..? లేదా..? అన్న అంశంపై చాలా ఊహాగానాలు కొనసాగుతున్నాయన్నారు. అసలు ప్రాజెక్ట్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించే ముందు భూములు ఇచ్చిన రైతులతో గానీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన సంస్థలతో గానీ ఎందుకు సంప్రదింపులు జరపలేదో చెప్పాలని అడిగారు.

### తొందరపాటు నిర్ణయాలతో రాష్ట్ర పురోగతి దెబ్బతింటుంది

సరైన రోడ్ మ్యాప్ లేకుండా సిఎం చేసిన ప్రకటనతో ఫార్మా సిటీ భవితవ్యం ఏంటన్న ప్రశ్న తలెత్తుతోందని కెటిఆర్ అన్నారు. ప్రాజెక్ట్ కోసం రైతులు ఇచ్చిన భూములను ఇతర అవసరాలకు వాడతామని ప్రభుత్వం చెబుతుండటం కూడా రైతుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. ఒకవేళ ప్రభుత్వం ప్రాజెక్ట్ ను రద్దు చేయాలని భావిస్తే మాత్రం ఈ ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చిన రైతులకు వెంటనే ఆ భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ కోసం ఇచ్చిన భూములను ఇతర అవసరాలకు వాడుతామంటే రైతులతో పాటు బిఆర్ఎస్ కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. పైగా ఫార్మాసిటీ కోసం ఇచ్చిన భూములను వేరే అవసరాలకు వాడితే న్యాయపరమైన సమస్యలు కూడా తప్పవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అస్తవ్యస్థ విధానాలు, అనిశ్చితితో కూడిన తొందరపాటు నిర్ణయాల కారణంగా రాష్ట్ర పురోగతి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు కచ్చితంగా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే విధంగా ఉంటాయని భావిస్తున్నట్లు కెటిఆర్ లేఖలో పేర్కొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066